## ఫినో బ్యాంక్ పేరుతో విద్యార్థులను సైతం మోసం చేసిన జనార్ధన్

పద్దెనిమిది సంవత్సరాలు నిండకపోయినా ఫేక్ అకౌంట్ల పేరుతో ఘరానా మోసం చేసిన జనార్ధన్...

జనార్ధన్ ను విచారించి సుమోటో కేసు నమోదు చేయాలని ఆర్ పి ఎస్ ఎఫ్ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి షాహిద్ ఆఫ్రిది డిమాండ్

ఎమ్మిగనూరు ఏప్రిల్ 09 నీలగిరి వార్త

ఎమ్మిగనూరు నియోజకవర్గ కేంద్రంలో ఫినో బ్యాంకు పేరుతో ఘరానా మోసం చేసిన జనార్ధన్ అనే వ్యక్తి పేద ప్రజలను, రైతులను మోసం చేయడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థి సంఘం నాయకులు షాహిద్ ఆఫ్రిది మాట్లాడుతూ ఫినో బ్యాంకు పేరుతో మోసాలు చేస్తున్న జనార్ధన్ వందలాదిమంది నిరుపేదలను మోసం చేయడమే కాకుండా, 18 సంవత్సరాల నిండకుండానే విద్యార్థులకు ఫేక్ అకౌంట్లు సృష్టించి వారి అకౌంట్లో నుండి డబ్బును స్వతాగా డ్రా చేసుకొని ఆ డబ్బుతో వడ్డీ వ్యాపారం చేస్తున్నాడని ఆరోపణలు వినిపిస్తున్నాయి. బాధితులు ఎవరైనా వచ్చి తమ అకౌంట్లో డబ్బులు లేవని అతను అడిగితే నాకు ఎలాంటి సంబంధం లేదని అబద్ధపు మాటలు చెప్పి వాళ్లను వెనక్కి పంపించేవాడని ఆరోపించారు. జనార్ధన్ ఫినో బ్యాంకు రాజీనామా చేస్తే బాధితులకు ఒరిగేది ఏమీ లేదని జనార్ధన్ అకౌంట్లను పరిశీలించి అలాగే తన ఆస్తులను జప్తు చేసి నిరుపేదలకు రైతులకు విద్యార్థులకు వారి సొమ్మును వారికి వచ్చే విధంగా ఏర్పాటు చేసి న్యాయం చేయాలని ఆఫ్రిది డిమాండ్ చేయడం జరిగింది. జనార్ధన్ అనే వ్యక్తి పై సుమోటా కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి బాధితులకు న్యాయం చేయాలి అని లేనియెడల విద్యార్థి సంఘాలను కలుపుకొని భారీ ఎత్తున ఉద్యమాలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమం నాయకులు అప్సర్, మహేష్, రాము, మహబూబ్ తదితరులు పాల్గొన్నారు



## నూతన వధూవరులను ఆశీర్వదించిన బీసీ సంక్షేమ సంఘం నాయకులు

బీసీ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం లోని దుగ్గొండి మండలం తిమ్మంపేట గ్రామంలో బీసీ సంక్షేమ సంఘం కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి సంఘం ఉపాధ్యక్షుడు బొంత రాజశేఖర్-అనుష ల వివాహ విందు కార్యక్రమానికి బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ తో పాటు
బీసీ సంక్షేమ సంఘం జిల్లా యూత్ అధ్యక్షుడు కదారి సురేష్ యాదవ్ హాజరై నూతన వధూవరులు బొంత రాజశేఖర్ - అనుష లను సుఖ సంతోషాలతో నిండు నూరేండ్లు చల్లగా ఉండాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మున్సిపాలిటీ కౌన్సిలర్ శివరాత్రి స్వామి, బీసీ సంక్షేమ సంఘం నర్సంపేట పట్టణ కార్యదర్శి నూనె రంజిత్ కుమార్ ముదిరాజ్, ఖానాపూరం మండల నాయకులు ముద్దంగుల సంపత్ లు పాల్గొన్నారు.



## ఆపరేషన్ కవాచ్ అద్భుతం: చీకటి ప్రయాణంలో బాలుడికి ధైర్యమిచ్చిన పోలీసులు!

కామారెడ్డిజిల్లా ఎస్పి యం రాజేష్ చంద్ర

కామారెడ్డి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 9, నీలగిరి వార్త

మందలించిందని మనస్తాపంపంతంతో ఇల్లు వదిలి అర్ధరాత్రి ఒంటరి ప్రయాణంకానీ ఆ బాలుడిని క్షేమంగా తల్లిదండ్రుల వద్దకు చేర్చింది కామారెడ్డి పోలీసుల నిశిత దృష్టి. కామారెడ్డి జిల్లా పోలీస్ శాఖ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ఆపరేషన్ కవాచ్" కేవలం నేరస్తుల వేటకే కాదు, ఆపదలో ఉన్నవారికి అభయహస్తం అని కామారెడ్డి పోలీసులు మరోసారి నిరూపించారు. నిజామాబాద్ నగరం వినాయక నగర్‌కు చెందిన 14 ఏళ్ల బాలుడు, మాతృమూర్తి మందలించడంతో తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు. ఎవరికీ చెప్పకుండా మంగళవారం మధ్యాహ్నం తన సైకిల్‌పై నిజామాబాద్ నుండి కామారెడ్డి వైపు బయలుదేరాడు. దాదాపు 50 కిలోమీటర్ల ప్రయాణం చేసి, అర్ధరాత్రి 11:00 గంటల సమయంలో టేక్రియాల్ జంక్షన్ వద్దకు చేరుకున్నాడు. అదే సమయంలో అక్కడ "ఆపరేషన్ కవాచ్" తనిఖీలు నిర్వహిస్తున్న దేవునిపల్లి పోలీసులు.. చీకట్లో ఒంటరిగా సైకిల్‌పై వెళ్తున్న బాలుడిని గమనించారు. అనుమానం వచ్చి ఆపి, బాలుడిని ప్రేమతో పలకరించగా అసలు విషయం వెలుగులోకి వచ్చింది. వెంటనే స్పందించిన పోలీసులు బాలుడి తల్లిదండ్రులకు సమాచారం అందించారు. అప్పటికే కుమారుడి ఆచూకీ తెలియక ఆందోళనలో ఉన్న తల్లిదండ్రులు బుధవారం తెల్లవారుజామున దేవునిపల్లి పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. పోలీసుల సమక్షంలో బాలుడికి కౌన్సెలింగ్ ఇచ్చి, క్షేమంగా తల్లిదండ్రులకు అప్పగించారు. తమ బిడ్డను కాపాడిన పోలీసులను బాధిత కుటుంబీకులు అభినందించారు ఎల్లకాలం సల్లగా ఉండాలని దేవుడ్ని వారు కోరుకున్నారు



# అంగన్వాడి టీచర్లకు స్మార్ట్‌ఫోన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న

వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త


అంగన్వాడీల సేవలు వెలకట్టలేనివి వరంగల్ ఎంపీ డా. కడియం కావ్యమడికొండలోని మా గార్డెన్స్ లో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్లు పంపిణీ కార్యక్రమానికి శాసనసభ్యులు కేఆర్ నాగరాజు తో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేశారు.







# సిద్దిపేటలో సంచలనం సృష్టించిన వైద్యుడి ఇంటి దోపిడీ కేసు ఛేదన



9 మంది నిందితుల అరెస్ట్

రూ.20 లక్షల విలువైన ఆస్తి స్వాధీనం

చాకచక్యంగా వ్యవహరించిన సిద్దిపేట గ్రామీణ పోలీసులు

కేంద్ర నేర పరిశోధన విభాగం బృందాలు

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 09నీలగిరి వార్త

సిద్దిపేట గ్రామీణ పోలీస్ స్టేషన్ పరిధిలోని బురుగుపల్లి గ్రామంలోని చెర్విత్తా మెడోస్ లో ఈ నెల 4వ తేదీన ఓ వైద్యుడి ఇంట్లో జరిగిన సంచలనాత్మక దోపిడీ కేసును సిద్దిపేట పోలీసులు కేవలం 72 గంటల్లో ఛేదించారు. ఈ కేసులో 9 మంది నిందితులను అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుండి సుమారు రూ.20 లక్షల విలువైన ఆస్తిని స్వాధీనం చేసుకున్నట్లు పోలీస్ కమిషనర్ సాధన రష్మీ పెరుమాళ్ తెలిపారు. ఈ నెల 4వ తేదీ రాత్రి 8 గంటల సమయంలో బురుగుపల్లిలోని వైద్యుడి నివాసంలోకి గుర్తుతెలియని దుండగులు చొరబడి, ఇంట్లో ఉన్న వారిని కత్తులతో బెదిరించి, తాళ్లతో కట్టివేసి నగదు, బంగారు ఆభరణాలు దోచుకుని పరారయ్యారు. బాధితుల ఫిర్యాదు మేరకు సిద్దిపేట గ్రామీణ పోలీసులు సంబంధిత చట్టాల కింద కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించారు. కేసు తీవ్రతను దృష్టిలో ఉంచుకుని నిందితులను పట్టుకునేందుకు 10 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. దర్యాప్తు అధికారి ఎం శ్రీను సంఘటన స్థలానికే చేరుకుని బాధితుల ఫిర్యాదు స్వీకరించి, అక్కడికక్కడే కేసు నమోదు ప్రతిని అందజేశారు. అనంతరం నిరంతరంగా 72 గంటల పాటు శ్రమించి కేసును విజయవంతంగా ఛేదించారు. ఈ దోపిడీకి ప్రధాన సూత్రధారి బెల్లంపల్లికి చెందిన రిటైర్డ్ సైనిక ఉద్యోగి నరేంద్రుల శ్రీకాంత్ అలియాస్ క్రాంతి అని పోలీసులు వెల్లడించారు. రామగుండంలోని చమురు సంస్థలో భద్రతా సిబ్బందిగా పనిచేస్తున్న అతడు విలాసవంతమైన జీవన శైలికి అలవాటు పడి సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో ఈ దోపిడీకి పథకం రచించాడు. తన స్నేహితులైన రాజేష్, శ్యామ్, చంద్రశేఖర్‌లతో కలిసి పథకం వేసిన శ్రీకాంత్ ములుగు, భద్రాచలం ప్రాంతాలకు చెందిన పాత నేర చరిత్ర ఉన్న గణేష్, ప్రేమ్ చంద్, పవన్‌లను గ్యాంగ్‌లో చేర్చుకున్నాడు. ఘటన జరిగిన రోజు నిందితులు ముందుగా ఇంటి పరిసరాలను పరిశీలించి, రాత్రి 8 గంటలకు ప్రహరీ గోడ దూకి లోపలికి ప్రవేశించారు. ఇంట్లో ఉన్న ఇద్దరు మహిళలు, ఇద్దరు చిన్నారులను కత్తులతో బెదిరించి 8.6 తులాల బంగారం, రూ.1 లక్ష నగదు, మొబైల్ ఫోన్లను దోచుకున్నారు. అనంతరం బాధితులను చార్జింగ్ తీగలు, తువ్వాళ్లతో కట్టివేసి అక్కడి నుండి పరారయ్యారు. అరెస్ట్ అయిన నిందితులు నరేంద్రుల శ్రీకాంత్ అలియాస్ క్రాంతి (41) రిటైర్డ్ సైనికుడు, కల్లూరి గణేష్ (30) కూలీ, ములుగు, ముత్యబోయిన ప్రేమ్ చంద్ (21) కూలీ, ములుగు, బడిశె పవన్ (23) కూలీ, ములుగు, దుగుట చంద్రశేఖర్ (44) సింగరేణి ఉద్యోగి,మడిశెట్టి రాజేష్ (39) డ్రైవర్,అక్కపాక శ్యామ్ (39) స్థలాల వ్యాపారి, లాడె ప్రకాష్ (26) విలేకరి, మాచర్ల వినయ్ (20) పెయింటర్, స్వాధీనం చేసుకున్న ఆస్తి 4.3 తులాల బంగారు ఆభరణాలు, ఒక నీలం రంగు యమహా ఆర్-15 ద్విచక్ర వాహనం, ఒక మారుతి డిజైర్ కారు, వివిధ కంపెనీలకు చెందిన 10 మొబైల్ ఫోన్లు, రూ.50 వేల నగదు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును ఛేదించడంలో సమన్వయంతో పనిచేసిన సహాయ పోలీస్ కమిషనర్ ఎం రవీందర్ రెడ్డి, గ్రామీణ సీఐ ఎం శ్రీను, కేంద్ర నేర పరిశోధన విభాగం ఇన్‌స్పెక్టర్ రవీందర్, ఉప నిరీక్షకులు తిరుపతి, రాజేష్, చంద్రమోహన్, వివేక్, సౌజన్య, శరత్, వేలిముద్రల బృందం, సమాచార సాంకేతిక విభాగ సిబ్బందిని పోలీస్ కమిషనర్ ప్రత్యేకంగా అభినందించారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల వద్ద, కాలనీ పరిసరాల్లో నిఘా కెమెరాలు ఏర్పాటు

# పరిశోధన, సాంకేతిక పరిజ్ఞానం దేశ అభివృద్ధికి దోహదం కావాలి

ఐ ఐ సి టిప్రధాన శాస్త్రవేత్త డా. సాయినాథ్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 9,నీలగిరి వార్త

తెలంగాణ యూనివర్సిటీ, సౌత్ క్యాంపస్ ఫిజిక్స్ విభాగం ఆధ్వర్యంలో రెండు రోజుల నేషనల్ కాన్ఫరెన్స్ ఘనంగా ప్రారంభం అయ్యింది. సౌత్ క్యాంపస్ లోని సెమినార్ హాల్ లో ఈ కాన్ఫరెన్స్ ప్రారంభం అయ్యింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐ ఐ సి టి ప్రధాన శాస్త్రవేత్త డా. సాయినాథ్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ భారత దేశంలో శాస్త్ర సాంకేతిక రంగాల్లో పరిజ్ఞానం పురాతన కాలంలోనే ఉండేది అన్నారు. యూరోపియన్స్ కు శాస్త్ర విజ్ఞానం కు తెలియని సమయంలోనే భారత దేశంలో చాలా సైంటిఫిక్ ఆలోచనలు ఉన్నాయనీ అన్నారు. ఆర్యభట్ట సున్నాను కనిపెట్టడం, సుశ్రుతుడు అధునాతన సాంకేతిక పరికరాలు లేని సమయంలో కూడా సర్జరీ చేయడాన్ని కనిపెట్టాడు అన్నారు. డాల్టన్ కంటే ముందే ఇక్కడ అణువు పై కణాదుడు అణువును కనిపెట్టాడు అన్నారు. అప్పుడే ఒక అణువుపై ఒక పుస్తకం రాశారని అన్నారు. మన పూర్వ చరిత్రని తెలుసుకొని ఆ ఆలోచనలను ముందుకు తీసుకువెళ్లాలని అన్నారు. భారత బయోటెక్ తో కలిసి ఐఐసిటిశాస్త్రవేత్తలు కరోనా నివారణ కోసం కొవాక్సిన్ అనే వ్యాక్సిన్ ను తయారు చేశామని అన్నారు. దేశంలోని 1/4 వ వంతు ప్రజలు ఈ వ్యాక్సిన్ తీసుకున్నారనీ అన్నారు. ఇది దేశానికి చేసిన సేవగా భావిస్తున్నామని అన్నారు. ఐఐసిటి లో జరుగుతున్న వివిధ పరిశోధనల గురించి వివరించారు. మరో అతిథి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ డా. నాగేశ్వర రావు మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక రంగాల్లో వస్తున్న నూతన సాంకేతిక గురించి విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని అన్నారు. ఆ రంగంలో ఎనర్జీ పరికరాల గురించి, వస్తున్న మార్పులను అధ్యయనం చేస్తూ, నూతన ఆవిష్కరణలు చెయ్యాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమ ప్రధాన వక్త ఐఐటీ హైదరాబాద్ ప్రొఫెసర్ డా. సూర్యనారాయణ మాట్లాడుతూ రేపటి పరిస్థితుల్లో ప్రపంచాన్ని ఏల బోతున్న క్వాంటం టెక్నాలజీ గురించి వివరించారు. భవిష్యత్ లో క్వాంటం టెక్నాలజీ నే సాంకేతికతకు ప్రధాన అవుతుందని తెలిపారు. ప్రిన్సిపల్ డా. సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ ఈ కాన్ఫరెన్స్ అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కాన్ఫరెన్స్ నేపథ్యాన్ని , లక్ష్యాలను ఫిజిక్స్ విభాగం హెడ్ డా.మోహన్ బాబు వివరించారు. కార్యక్రమాన్ని ఫిజిక్స్ విభాగం చైర్మన్ బోర్డ్ ఆఫ్ స్టడీస్ డా.హరిత లక్కరాజు సమన్వయం చేశారు. ఫిజిక్స్ విభాగం అధ్యాపకులు డా. జి .లలిత సాంకేతిక అంశాల విభాగాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వచ్చిన వ్యాసాలతో కూడిన సావనీర్ ను అతిథులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డా.రాజేశ్వరి. ఫిజిక్స్ విభాగం అధ్యాపకులు వైశాలి,డా.సరిత పిట్ల, బి. దిలీప్,డా.శ్రీమాత,వివిధ విభాగాల అధ్యాపకులు డా.ప్రతిజ్ఞ, డా.అంజయ్య, డా.నాగరాజు,డా.సబిత, డా.సునీత, డా.నారాయణ,డా.యాలాద్రి,డా.రమాదేవి, డా.ఇంద్రకరణ్,శ్రీకాంత్ గౌడ్,డా .వెంకట్ రెడ్డి,డా.శ్రీనివా స్,డా. కనకయ్య, డా. అఫ్రీన్ , వివిధ విశ్వ విద్యాలయాల నుంచి వచ్చిన ప్రతినిధులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో 100 పడకల క్రిటికల్ కేర్ భవన ప్రారంభోత్సవం

నీలగిరి వార్త ం ఏప్రిల్ 09 శేరిలింగంపల్లి ప్రతినిధి(అశోక్)

కొండాపూర్ జిల్లా ఆసుపత్రిలో రూ. 40 కోట్ల 50 లక్షల రూపాయల అంచనావ్యయంతో నూతనంగా నిర్మించ బోయే 100 పడకల క్రిటికల్ కేర్ విభాగం భవనం నిర్మాణం పనులకు తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య ,వైద్య కుటుంబసంక్షేమ ,సైన్స్, టెక్నాలజీ శాఖామాత్యులు దామోదర రాజనర్సింహ , ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్ క్రిస్టినా , డి ఎం లలిత దేవి , రాజేంద్రనగర్ ఆర్డీవో వెంకట్ రెడ్డి , తహసీల్దా ర్ మహిపాల్ రెడ్డి , తాజామాజీ కార్పొరేటర్లు హామీద్ పటేల్, నార్నె శ్రీనివాసరావు ల తో కలిసి శంకుస్థాపన చేసిన పి ఎ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ క్రిటికల్ కేర్ బ్లాక్ శంకుస్థాపన తర్వాత కొండాపూర్ హాస్పిటల్, డయాగ్నస్టిక్స్ హబ్‌ను ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజన ర్సింహ,పిఎసి చైర్మన్ గాంధీ సందర్శించారు. వైద్య సేవలు, ల్యాబ్ టెస్టులు, తదితర అంశాలపై పేషెంట్లను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ కొండాపూర్ జిల్లా ఆసుపత్రిలో రూ.40 కోట్ల 50 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించబోయే 100 పడకల క్రిటికల్ కేర్ విభాగం నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని మన నియోజకవర్గ ప్రజలకు, పరిసర ప్రాంత ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుంది అని , పేద ,మధ్యతరగతి ప్రజలకు అత్యవసర వైద్య చికిత్స కు అవసరయ్యే నాణ్యమైన వైద్యం అందించే దిశగా ముందడుగు



వేస్తున్నామని, ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని, అన్ని హంగులతో సకల సౌకర్యాల తో నిర్మించి ప్రజలకు త్వరలోనే అందుబాటులోకి తీసుకువస్తామని, నాణ్యత ప్రమాణాలతో నిర్మించాలని ,నాణ్యత విషయం లో ఎక్కడా రాజీపడ కూడదని పనులు త్వరితగతిన పూర్తి చేసి త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు, వైద్య సిబ్బంది, మాజీ కౌన్సిలర్లు, కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జీవో 65 ప్రకారం మున్సిపల్ కార్మికులకు జీతాలు చెల్లించాలి: బి. నాగేశ్వరరావు

పటాన్చెరు, ఏప్రిల్ 09, నీలగిరి వార్త

మున్సిపల్ కార్మికులకు జీవో 65 ప్రకారం రూ.16,600 జీతాలు చెల్లించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి. నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఇంద్రేశం మున్సిపల్ కమిషనర్‌కు సిఐటియు ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇంద్రేశం మున్సిపాలిటీ ఏర్పడి దాదాపు పది నెలలు గడిచినా జీవో 65 ప్రకారం జీతాలు అమలు చేయడం లేదని ఆరోపించారు. ప్రస్తుతం గ్రామపంచాయతీ కాలంలో ఉన్న రూ.9,500 వేతనాలనే కొనసాగిస్తూ కార్మికులను నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు.ప్రతి నెల 10వ తేదీ దాటినా జీతాలు చెల్లించకపోవడం అన్యాయమని, కనీసం ప్రతి నెల 6వ తేదీ లోపు జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా కార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్ వంటి చట్టపరమైన సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఇంద్రేశం ప్రాంతంలో మున్సిపల్ కార్మికుల సమస్యలను పట్టించుకోకపోవడం సమంజసం కాదని అన్నారు. కార్మికులకు ఐడి కార్డులు, సబ్బులు, నూనెలు వంటి అవసరమైన సౌకర్యాలు కూడా కల్పించాలని కోరారు.బచ్చు గూడెం వార్డులో అర్జున్, చిన్న కంజర్ల వార్డులో ఖదీర్ అనే కార్మికులు రోడ్డు ప్రమాదాల్లో మరణించినా, వారికి రావలసిన ఇన్సూరెన్స్ మొత్తాలు ఇప్పటికీ చెల్లించకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. మరణించిన కార్మికుల కుటుంబాలకు కనీసం రూ.30 వేల ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు.కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఇంద్రేశం కమిటీ అధ్యక్షుడు పోచయ్యతో పాటు మల్లేశం, నర్సింలు, శ్రీనివాస్, సుధాకర్, ఆంజనేయులు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# పోషణ్ పక్వాడ పక్సోత్సవాలు పక్షోత్సవాల సందర్భంగాపిల్లల్లో స్క్రీన్ టైమ్ తగ్గించడం లక్ష్యం... సిడిపిఓ ఎం పూర్ణిమ

జగ్గంపేట నీలగిరి వార్త కాకినాడ జిల్లా

జగ్గంపేట ఏపీఎల్ 9:

పిల్లల్లో మొబైల్ , టివి వంటి స్క్రీన్ లను చూసే సమయాన్ని తగ్గించడం ఈ ఏడాది “పోషణ్ పక్వాడ” పక్సోత్సవాలు ప్రధాన లక్ష్యమని సిడిపివో యమ్. పూర్ణిమ అన్నారు. గురువారం జగంపేట మం డలం రాజపూడి పీహెచ్సీ లో బివిఎస్‌ఎన్ ఎంఏ ( ప్రధాన మంత్రి మాతృత్వ సురక్ష అభియాన్ ) గర్భిణీ లకు బాలింతలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఆ కార్యక్రమం లో పోషణ పక్వాడ్ కార్యక్రమం . ప్రాజెక్ట్ పరిధిలో ఉన్న కిర్లంపూడి, జగ్గంపేట, గండేపల్లి మండలం లోని పీహెచ్సీ లలో పోషన్ పక్వాడా పక్షోత్సవాలు ప్రారంభించాము అని చెప్పారు. దీనిలో ప్రధానంగా ఐదు అంశాలు 1.తల్లి మహిళ శిశు పోషణ, 2) మూడు సంవత్సరాల లోపు పిల్లల్లో మేధాభివృద్ధి, ఆట ఆధారిత విద్య, 3)పిల్లల్లో స్క్రీన్ టైం తగ్గించేందుకుగాను తల్లిదండ్రులు మరియు సమాజం పాత్ర, 4) అంగన్వాడీ కోసం సమాజ మద్దతు




సమీకరణ, 5)పిల్లలకు ప్రాసెస్డ్ ఫుడ్డు తగ్గించడం, హానికర అలవాట్లు( ఫోను స్క్రీన్ తగ్గించడం), నేచర్, ఆటలు అలవర్చడం, ఎక్కువ సాల్టు ఉన్న పదార్థాలు తినడం వలన పిల్లల్లో బరువు పెరిగి, జీర్ణకోస సమస్యలు ఏర్పడుతున్న కారణంగా తల్లులతోపాటు తండ్రులకు కూడా ఈ విషయాన్ని వివరించారు భాగస్వాములు చేయడం, అవగాహన కార్యక్రమాల్లో కుటుంబాల్లో ఉన్న గ్రాండ్ పేరెంట్స్ ను భాగస్వాములను చేసి వారి ద్వారా పిల్లలకు మంచి అలవాట్లు నేర్పడం ఈ పక్షోత్సవాల్లో షెడ్యూల్ గా ఉన్నట్టు చెప్పారు. ఈ రాజపూడి పీహెచ్సీ డాక్టర్ పూజ, పీహెచ్ ఎన్ లక్ష్మి కాంతం, సూపరవైజర్ అమ్మజి గర్భిణీ లు, బాలింతలు, స్థానిక ప్రజలు అంగన్వాడీ టీచర్ లు, ఏ ఎన్.ఎం లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# ట్రాన్స్‌జెండర్ల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక దృష్టి.

## అడిషనల్ కలెక్టర్ పాండు.

సంగారెడ్డి ప్రతినిధి, ఏప్రిల్ 09,నీలగిరి వార్త :

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న హెల్త్ వీక్ కార్యక్రమాల్లో భాగంగా గురువారం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ట్రాన్స్‌జెండర్ల కోసం నిర్వహించిన ప్రత్యేక ఆరోగ్య శిబిరాన్ని అడిషనల్ కలెక్టర్ పాండు సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజంలోని ప్రతి వర్గానికి సమానంగా నాణ్యమైన వైద్య సేవలు అందించడం ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని తెలిపారు. ట్రాన్స్‌జెండర్ సమాజం ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ, అవసరమైన పరీక్షలు, చికిత్సలు అందించేందుకు ఇలాంటి ప్రత్యేక శిబిరాలు నిర్వహించడం ఎంతో అవసరమన్నారు. ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా, ఇలాంటి శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని, ఆరోగ్యంపై అవగాహన పెంపొందించుకోవాలని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జీజీహెచ్ సూపరింటెండెంట్ మురళీకృష్ణ, డాక్టర్ శశాంక్, వైద్యులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రైవేట్ కాలేజీలకు దీటుగా ప్రభుత్వ విద్య..

### రూ. 8 కోట్లతో నిర్మించిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల నూతన భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే కృష్ణారావు..

నీలగిరి వార్త - కూకట్ పల్లి

పేద విద్యార్థులు ప్రభుత్వ కళాశాలలో చదువుకోవాలంటే నాంపల్లి వెళ్లి డిగ్రీ ఇంటర్ చదువుకునే రోజులలో కూకట్ పల్లి కి ప్రభుత్వ ఇంటర్ డిగ్రీ కళాశాలలో కావాలని పోరాడి తీసుకువచ్చానని, ఏమ్మెల్యే మాధవరం కృష్ణారావు తెలిపారు. కళాశాలను కూకట్ పల్లి కి మంజూరు చేసినప్పటికీ మౌలిక వసతులు లేక పోవడంతో విద్యార్థులకు కావాల్సిన బెంచీలు ఇతర సదుపాయాలను ఒక సంవత్సర కాలం పాటు సొంత నిధులను ఖర్చు చేసి అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. ఆనాడు ముందుచూపుతో చేపట్టిన కళాశాల ఏర్పాటు నేడు తెలంగాణ రాష్ట్రంలో డిగ్రీ కళాశాలలో అగ్రగామిగా కూకట్పల్లి డిగ్రీ కళాశాల ఉండే స్థాయికి చేరిందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. జూనియర్, డిగ్రీ కళాశాలలు ఒకే క్యాంపస్ లో ఉండటంతో స్థలం సరిపోక రెండు కళాశాలల విద్యార్థులు అధ్యాప కులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కూకట్పల్లి హుడా ట్రక్ పార్క్




స్థలంతో పాటు కేపీహెచ్ బి, బాలనగర్ ప్రాంతాల్లో ప్రభుత్వ భూములు అందుబాటులో ఉన్నాయని వాటిలో నాలుగు ఎకరాలు డిగ్రీ లేదా జూనియర్ కళాశాలకు కేటాయించాలని కోరారు. ప్రభుత్వ నిధులు లేకపోతే సీఎస్ఆర్ నిధులతో భవనాలను నిర్మించేందుకు కృషి చేస్తానని ఏమ్మెల్యే తెలిపారు. భూమి కేటాయించేందుకు కలెక్టర్, విప్ మహేందర్ రెడ్డిలు కృషి చేయాలని కోరారు. కూకట్ పల్లిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్మించిన నూతన భవనన్నీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు భవనాన్ని ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ మనూ చౌదరి తదితర అధికారులు, కళాశాల సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి, కలెక్టర్ లు మాట్లాడుతూ, నూతన భవనాన్ని నిర్మించి అందుబాటులోకి తీసుకురావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ప్రభుత్వ కాలేజీలు, పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ప్రైవేట్ విద్యాసంస్థలతో పోటీగా నిలిచేలా నాణ్యమైన విద్యను అందిస్తున్నామని పేర్కొన్నారు. కూకట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల రాష్ట్రానికి, జిల్లాకు ఆదర్శంగా నిలుస్తోందని అన్నారు. ఈ కార్యక్రమములో మాజీ కార్పొరేటర్లు తూము శ్రావణ్ కుమార్, సభిహా గౌసుద్దీన్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



# పిడిఎస్ బియ్యం కొనుగోలు చేస్తే కఠిన చర్యలు తప్పవు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 9 , నీలగిరి వార్త :

కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలోనీ పలు రైస్ డిపోలపై జిల్లా సివిల్ సప్లై అధికారులు సివిల్ సప్లై అకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో అక్రమంగా నిల్వ ఉంచిన సూమారు 73 కిలోల పీడీఎస్ బియ్యం, నూకలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు.సివిల్ సప్లై డిప్యూటీ అధికారి షరీఫ్ ఆధ్వర్యంలో డిపోలపై తనిఖీలు చేపట్టారు. రేషన్ బియ్యాన్ని అక్రమంగా విక్రయిస్తున్నట్లు గుర్తించారు. స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని రైస్ డిపోను సీజ్ చేశారు. పిడిఎస్ బియ్యాన్ని రైస్ డిపో యజమానులు ఎవరైనా కొనుగోలు చేస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఆయన వెంట ఆర్ఐ అశోక్ సిబ్బంది పాల్గొన్నారు.

# పిఏ సిఏస్ ఆధ్వర్యంలో ఐకెపి కేంద్రాల ప్రారంభం

**ప్రారంభించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి**

**నీలగిరి వార్త, సూర్యాపేట:**

సూర్యాపేట రూరల్ మండలం లో గాంధినగర్, యర్కారం, దుబ్బతండ, టేకుమట్ల గ్రామాలలో ప్రాదమిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఐకెపి కేంద్రాలను సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2004 సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఆలోచన మేరకు ఇందిరా క్రాంతి పదం పేరుతో రైతుల ఇంటి వద్దనే ధాన్యం కొనాలనే ఆశయంతో ఐకెపి కేంద్రాలను ప్రారంభించారని తెలిపారు. ఐకెపి కేంద్రాల్లో రైతులకు మద్దతు ధర లభిస్తుందని, రైతులు దూర ప్రాంతాలకు పోకుండా దళారుల చేతిలో మోసపోకుండా ఉండటం కోసం ప్రభుత్వం ఐకెపి కేంద్రాలను ప్రారంభించిందని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు రేషన్ దుకాణాల ద్వారా ఉచితంగా సన్న బియ్యం ఇస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ అలి, పిఏసిఏస్ డిసిఓ ప్రవీణ్ కుమార్, టిఐసి చైర్మన్ అంజయ్య, సి.ఓ శ్యాంసుందర్ రెడ్డి, పిఏసిఏస్ సిబ్బంది వెంకట్ రెడ్డి పలు గ్రామాల సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.




# 16వ వార్డు చెత్త తొలగింపు

**వార్డును పర్యటించి చెత్త తొలగింపుకు చర్యలు**

**వార్డును అన్ని రంగాలలో అభివృద్ధి పరుస్తా**

**16వ వార్డు కౌన్సిలర్ కేతావత్ రూప్ల నాయక్**

దేవరకొండ పట్టణంలోని 16వ వార్డు అన్ని రంగాలలో అభివృద్ధి పరచడంతో పాటు ఎప్పటికప్పుడు పారిశుద్ధం చెత్త తొలగింపు పట్ల మున్సిపల్ సిబ్బందితో పర్యవేక్షిస్తున్నానని దేవరకొండ పట్టణ 16వ వార్డు కౌన్సిలర్ కేతావత్ రూప్ల నాయక్ అన్నారు. గురువారం ఆయన వార్డును పర్యటించారు. ఎక్కడ చెత్త ఉన్నదో గుర్తించి చర్యలు చేపట్టారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు తాను కృషి చేస్తానని తెలిపారు.



# మైనంపల్లి లో తల్లిపాల వారోత్సవాలు

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ మండలం మైనంపల్లి గ్రామంలో అంగన్వాడీ కేంద్రం ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈసందర్భంగా సర్పంచ్ కొర్ర రాంసింగ్ నాయక్ మాట్లాడుతూ బాలింతలు మంచి పౌష్టికాహారం తీసుకోవాలని. అదేవిధంగా ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. ఈసమావేశంలో పంచాయతీ కార్యదర్శి అంబేద్కర్. ఉపద్యాయులు జగదీష్. అంగన్వాడీ టీచర్ కమలమ్మ. ఆయా కలమ్మ. విద్యార్థులు పాల్గొన్నారు.




# ఇంజనీరింగ్ శానిటేషన్ విభాగాలు సమన్వయం తో పనిచేయాలి.

**హన్మకొండ జిల్లా కలెక్టర్/ బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్.**

**ఇంజనీరింగ్ శానిటేషన్ విభాగాల అధికారులతో సమావేశం.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**



ఇంజనీరింగ్ శానిటేషన్ విభాగాలు సమన్వయం తో పనిచేయాల్సిన అవసరం ఉందని హన్మకొండ జిల్లా కలెక్టర్ బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. గురువారం హన్మకొండ లోని సమీకృత కలెక్టరేట్ కార్యాలయం లో బల్దియా కు చెందిన ఇంజనీరింగ్ శానిటేషన్ విభాగాల అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశం లో కలెక్టర్ పాల్గొని సమర్థవంతం గా చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా కలెక్టర్ మాట్లాడుతూ వాహనాల మరమ్మత్తులు చేపట్టడంతో పాటు ఎప్పటికప్పుడు వాటి స్థితిగతులకు సంబంధించిన రిపోర్టును తీసుకోవాలని స్వచ్ఛ ఆటో చెత్త సేకరణకు రాకుంటే ఎందుకు రాలేదో తెలుసుకుంటూ ఆటో పని విధానానికి సంబంధించి రెగ్యులర్ గా అధికారులు సానిటరీ ఇన్స్పెక్టర్లు జవాన్లు మానిటరింగ్ చేయాలని ఇంజనీరింగ్ అధికారులు శానిటేషన్ అధికారుల మధ్య సమన్వయం అవసరం అని వాహనాలు మరమ్మత్తులకు గురి అయితే వెంటనే చేపట్టేలా చర్యలు తీసుకోవాలని శానిటేషన్ సంబంధిత అంశాలలో ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సమావేశాలు ఏర్పాటు చేసుకుని అధికారులు సిబ్బంది సమన్వయం తో పనిచేయాలని వాహనాల మరమ్మత్తులో జాప్యాన్ని నివారిస్తూ ట్రాన్స్ఫర్ స్టేషన్ లను శుభ్రంగా ఉండేలా నిర్వహించాలని చెత్త తరలింపు క్రమం లో వాహన ప్రయాణ సమయం పక్కా గా ఉండాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సి ఎం హెచ్ ఓ డా. రాజారెడ్డి ఎం హెచ్ ఓ డా.రాజేష్ ఈ ఈ లు మహేందర్ మాధవి లత డి ఈ లు రాజ్ కుమార్ కార్తీక్ రెడ్డి సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నేనావత్ బాలు నాయక్‌కు మంత్రి పదవి ఇవ్వాలి

**యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జరుపుల లక్ష్మి-తిరుపతి**

**మంత్రి వర్గంలో లంబాడ సామాజిక వర్గానికి అవకాశం కల్పించాలి**

**డిండి దేవరకొండ నీలగిరి వార్త**

తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న సీనియర్ నాయకుడు, దేవరకొండ శాసనసభ్యుడు నేనావత్ బాలు నాయక్‌కు రాష్ట్ర మంత్రివర్గంలో చోటు కల్పించాలని యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జరుపుల లక్ష్మి ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన లంబాడ సామాజిక వర్గానికి ప్రాతినిధ్యం వహిస్తూ, సామాజిక న్యాయం పాటించే క్రమంలో బాలు నాయక్‌ను మంత్రివర్గంలోకి తీసుకోవడం అత్యంత అవసరమని అభిప్రాయపడ్డారు. అత్యంత వెనుకబడిన మరియు గిరిజన జనాభా అధికంగా కలిగిన మారుమూల దేవరకొండ నియోజకవర్గం నుంచి ఒక సామాన్య రైతు కుటుంబంలో జన్మించిన బాలు నాయక్, అట్టడుగు స్థాయి నుండి నాయకుడిగా ఎదిగారని కొనియాడారు. తొలుత ఎంపీటీసీగా ప్రస్థానాన్ని ప్రారంభించి, మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్‌గా జిల్లా అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో విజయం సాధించిన బాలు నాయక్‌కు పరిపాలనా పరంగా మరియు రాజకీయ పరంగా అపారమైన అనుభవం ఉందని, అది రాష్ట్ర ప్రభుత్వానికి ఎంతో బలాన్ని ఇస్తుందని పేర్కొన్నారు. గత పది సంవత్సరాల కాలంలో దేవరకొండ ప్రాంతం ఘోరమైన నిర్లక్ష్యానికి గురైందని, గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో బాలు నాయక్ ఎమ్మెల్యేగా ఉన్న సమయంలోనే ఈ ప్రాంతంలో అభివృద్ధికి పునాదులు పడ్డాయని జరుపుల లక్ష్మి వివరించారు. ఆ రోజుల్లోనే నియోజకవర్గంలోని ప్రతి మారుమూల తండాకు రోడ్డు సౌకర్యం, విద్యుత్ సరఫరా మరియు తాగునీరు అందించి గిరిజన ప్రాంతాల రూపురేఖలను బాలు నాయక్ మార్చివేశారని గుర్తు చేశారు. ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న ఎస్.ఎల్.బి.సి ఎస్ ఎల్ బి సి సొరంగ మార్గం పనులను పూర్తి చేయాలన్నా, డిండి ఎత్తిపోతల పథకం ద్వారా ఈ ప్రాంత సాగునీటి కష్టాలను తీర్చాలన్నా బాలు నాయక్‌కు మంత్రి పదవి దక్కడం అనివార్యమని స్పష్టం చేశారు. సింగరాజుపల్లి ఎత్తిపోతల పథకం, నక్కలగండి, గొట్టిముక్కల, పెండ్లిపాకుల, అక్కంపల్లి వంటి కీలకమైన రిజర్వాయర్లను పూర్తి చేసి దేవరకొండను సస్యశ్యామలం



చేయాలంటే బాలు నాయక్‌కు అధికారంలో ప్రాధాన్యత ఉండాలని పేర్కొన్నారు.

బాలు నాయక్ కేవలం రాజకీయ నాయకుడిగానే కాకుండా, నిత్యం ప్రజల మధ్య ఉంటూ వారి కష్టసుఖాలను పంచుకునే ప్రజా మనిషిగా గుర్తింపు పొందారని, విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించేలా, నిరుద్యోగులు ఉద్యోగ అవకాశాలు పొందేలా నిరంతరం ప్రోత్సహిస్తారని తెలిపారు. క్రీడాకారుల నైపుణ్యాన్ని గుర్తించి వారిని అన్ని విధాల ఆదుకుంటున్న అభివృద్ధి ప్రదాతగా, గిరిజన ముద్దుబిడ్డగా బాలు నాయక్ పేదల ఆశాజ్యోతిగా నిలిచారని ప్రశంసించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాలు నాయక్‌కు మంత్రి పదవి కట్టబెడితే, ప్రత్యేక నిధులతో నియోజకవర్గం అభివృద్ధిలో దూసుకుపోతుందని, తద్వారా ఈ ప్రాంత ప్రజలు కాంగ్రెస్ పార్టీకి మరియు ప్రభుత్వానికి జీవితాంతం రుణపడి ఉంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. బడుగు, బలహీన వర్గాల గొంతుకగా నిలిచే బాలు నాయక్ సేవలను రాష్ట్ర స్థాయిలో వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# తాటికోల్‌లో ఉపాధి హామీ పనులపై అధికారుల మెరుపు తనిఖీ

**నాణ్యత లేని పనులు నిలిపివేయాలని ఆదేశం**

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ మండలంలోని తాటికొల్ గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధుల వినియోగంలో జరుగుతున్న అక్రమాలపై గ్రామస్తులు మరియు వివిధ పార్టీల నాయకులు గళమెత్తారు. ఈ మేరకు బీఆర్ఎస్ నాయకులు బొడ్డు గోపాల్ గౌడ్, బీజేపీ నాయకులు పబ్బు సైదులు గౌడ్, సయ్యద్ తదితరులు అధికారులకు ఫిర్యాదు చేయడంతో క్వాలిటీ అండ్ కంట్రోల్ అధికారులు వెంటనే స్పందించి గ్రామంలో పర్యటించారు. ఫిర్యాదుదారుల సమక్షంలోనే అధికారులు క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదని గుర్తించిన అధికారులు, ఆ పనిని వెంటనే నిలిపివేయాలని ఆదేశించారు. వీఓ బిల్డింగ్ మరియు ప్రహరీ గోడల నిర్మాణాలపై పూర్తిస్థాయి నివేదికను జిల్లా కలెక్టర్‌కు అందజేస్తామని ఈ సందర్భంగా అధికారులు వెల్లడించారు. ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగం కానివ్వం: బొడ్డు గోపాల్ గౌడ్ ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు బొడ్డు గోపాల్ గౌడ్ మాట్లాడుతూ అధికారులకు పలు సూచనలు చేశారు. ఆయన మాటల్లోనే.."గ్రామ అభివృద్ధి కోసం ప్రభుత్వం కేటాయించిన నిధులను కొంతమంది ఇష్టారాజ్యంగా వాడుకుంటున్నారు. ప్రభుత్వ పాఠశాల కాంపౌండ్ వాల్ నిర్మాణంలో కనీస నాణ్యత లేదు. సిమెంట్ పాలు తక్కువగా వాడటమే కాకుండా, నాసిరకం మెటీరియల్‌తో గోడలు కడుతున్నారు. ఇలాంటి పనుల వల్ల ప్రభుత్వ నిధులు వృథా కావడమే తప్ప ప్రజలకు ఎలాంటి ఉపయోగం ఉండదు. అధికారులు ఇప్పటికైనా స్పందించి నాణ్యత లేని పనులను నిలిపివేయడం శుభపరిణామం.



వి ఓ బిల్డింగ్ విషయంలో కూడా పారదర్శకమైన విచారణ జరగాలి. తప్పు చేసిన వారు ఎంతటి వారైనా వదిలిపెట్టకూడదు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకునే వరకు మేము పోరాటం ఆపం."ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ నాయకులు పబ్బు సైదులు గౌడ్, సయ్యద్, ఇతర గ్రామస్తులు మాట్లాడుతూ.. పనుల్లో పారదర్శకత ఉండాలని డిమాండ్ చేశారు. అధికారులు స్పందిస్తూ.. ప్రతి పైసాకు లెక్క ఉంటుందని, తనిఖీ నివేదిక ఆధారంగా కలెక్టర్ చర్యలు తీసుకుంటారని స్పష్టం చేశారు.

# వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన

## ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**దేవరకొండ నీలగిరి వార్త**

కొండమల్లేపల్లి మండలంలోని పెండ్లిపాకల పరిధిలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతులు పండించిన వడ్లకు సరైన ధర లభించేందుకు ప్రభుత్వం మరియు సంబంధిత సంస్థలు కట్టుబడి ఉన్నాయని తెలిపారు. మధ్యవర్తుల ద్వారా రైతులు నష్టపోకుండా నేరుగా కొనుగోలు కేంద్రాల ద్వారా పంటను విక్రయించుకోవడం వల్ల వారికి అధిక లాభం చేకూరుతుందని చెప్పారు.

పెండ్లిపాకల మరియు పరిసర గ్రామాల రైతులకు ఈ కొనుగోలు కేంద్రం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. రైతులు తమ పంటను నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా తీసుకువచ్చి విక్రయించాలని సూచించారు. కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా జరిగేలా చూడాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, రైతులు, వ్యవసాయ శాఖ అధికారులు, వివిధ గ్రామ సర్పంచులు,ఉపసర్పంచులు పాల్గొన్నారు.



# రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ప్రజల మద్దతు పెరుగుతుంది

**- వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి**

**నీలగిరి వార్త, సూర్యాపేట:**

రైతులకు మద్దతు ధర కల్పించడం కోసం ప్రతి గ్రామంలోనూ రాష్ట్ర ప్రభుత్వం ఐకెపి కేంద్రాలను ఏర్పాటు చేసిందని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. గురువారం నాడు సూర్యాపేట రూరల్ మండలంలో కేటీ అన్నారం, టేకుమట్ల, ఎండ్లపల్లి , రత్నపురం గ్రామంలో ఆయన ఐకెపి కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తుందని అన్నారు. ప్రభుత్వం పేదల కోసం ఉచితంగా సన్నబియ్యం ఇస్తుందని, ఉచిత విద్యుత్తు మహిళలకు ఆర్టీసీ బస్సు ప్రయాణం కల్పిస్తుందని అన్నారు. సూర్యాపేట నియోజకవర్గంలో గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 74 గ్రామ పంచాయతీలను గెలుచుకుందని, అలాగే సూర్యాపేట మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ గతంలో ఎన్నడు లేని విధంగా 31 కౌన్సిలర్ పోస్టులను గెలుచుకుందని మరో ముగ్గురు రెబల్స్ గెలిచారని ఆయన అన్నారు. ప్రజల్లో కాంగ్రెస్ పార్టీకి ఆదరణ పెడుతుందని, రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ప్రజలు మద్దతు ఇస్తున్నారని ఆయన ఈ సందర్భంగా అన్నారు.

జిల్లా యంత్రాంగం సూర్యాపేట నియోజకవర్గంలో 109 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి చెప్పారు. కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. మార్కెట్ కమిటీ ద్వారా టార్పలిన్లు, తేమ పరికరాలు , గన్ని సంచులు సరఫరా చేసినట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఎగ్రేడ్ దాన్యానికి మద్దతు ధర 2389/- చెల్లిస్తుందని, సన్న వడ్లకు క్వింటాల్ కు 500/- బోనస్ ఇస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్ సిసి యాదగిరి ఏపీఎం మైసయ్య కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ అలి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అబ్దుల్ రహీం, టేకుమట్ల ఐకెపి- 2 నిర్వాహకులు పద్మ, జానకమ్మ, ఆలమ్మ, సరిత, మాణిక్యం, దాసరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. టేకుమట్ల ఐకెపి కేంద్రం- 1 నిర్వాహకులు దాసరి హేమలత, సూరారం మంజుల, దుండిగల శివయ్య, బొద్దు రాంబాబు, దాసరి శ్రీను పాల్గొన్నారు. యండ్లపల్లి - 1 కేంద్రంలో నిర్వాహకులు దుర్గా, కౌసల్య, మమత రాణి, సర్పంచ్ తాటిపాముల సుధీర్ ఉప సర్పంచ్ ఉయ్యాల ఆది నారాయణ, నిర్వాహకులు కేంద్రం - 2 తాటిపాముల లక్ష్మి, బానోతు పద్మ పాల్గొన్నారు




## ఉపాధిహామీపథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి"2026-2027 ఆర్థిక సంవత్సరానికి

### సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఏప్రిల్ 09**

మునగాల:మండల పరిధిలోనినర్సింహాపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో. 2026బి 2027 ఆర్థిక సంవత్సరంలో చేపట్టబోయే ఉపాధి హామీ పనులకు సంబంధించిన అవగాహన సమావేశం గ్రామ సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు, ఈసందర్భంగా గ్రామసర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ మాట్లాడుతూ,ఉపాధిహామీ కూలీలు మేట్లకు తగు సూచనలు చేస్తూ ఈ పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అలాగే పని చేసే క్రమంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో జరిగే ఈ కార్యక్రమాన్ని జాబ్ కార్డు కలిగిన ప్రతి లబ్ధిదారులు ఈ ఆర్థిక సంవత్సరంలో 125 రోజులపాటు పని దినాలు ఉపయోగించుకునే అవకాశం ఉందని.అలాగే దినసరి కూలి 307 చొప్పున పొందే అవకాశం ఉందని. అలాగే పని కోసం దరఖాస్తు చేసుకున్న.ప్రతి ఒక్క లబ్ధిదారుడికి,అవసరమైన పని దినాలు కల్పిస్తామని ఇప్పటికే ఈఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పనుల జాబితా సిద్ధం చేశామని.రెండు మూడు రోజుల్లో,పనులు ప్రారంభమవుతాయని.దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్క గ్రూపుకు ప్రాధాన్యత క్రమంలో పని కల్పిస్తామని అన్నారు, ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, ఫీల్డ్ అసిస్టెంట్ ముత్తయ్య, గ్రామానికి చెందిన ఉపాధిహామీ కూలీలు మేట్లు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## మునగాల మండల సమాచార హక్కు రక్షణ చట్టం 2005 నూతన మండలకమిటీ ఎన్నిక

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఏప్రిల్ 09**

మునగాల:మండలకేంద్రంలో గురువారం సమాచార హక్కు రక్షణ చట్టం 2005 మునగాల మండల నూతన కమిటీని జిల్లా పొలిటికల్ కన్వీనర్ బద్దంరాజు కృష్ణ ప్రసాద్, కోదాడ నియోజకవర్గ ఇంచార్జ్ గడ్డం అంజి,మునగాల మండల అధ్యక్షుడు వసంత్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మునగాల మండల టౌన్ అధ్యక్షుడిగా వేట అశోక్, మండల ఉపాధ్యక్షుడిగా గడ్డం వినోద్, జనరల్ సెక్రెటరీ చిర్ర వివేక్, జాయింట్ సెక్రెటరీ చిర్ర ప్రవీణ్, ట్రెజరర్ మహేందర్ వీరిని మండల నూతన కమిటీగా ఎన్నుకోవడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా పొలిటికల్ కన్వీనర్ బద్దం రాజు కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ.. మునగాల మండల సమాచార హక్కు రక్షణ చట్టం 2005 నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. కమిటీల ఏర్పాటుకు కృషి చేస్తున్న కోదాడ నియోజకవర్గ ఇంచార్జ్ గడ్డం అంజిని ఈ సందర్భంగా ఆయన అభినందించారు. మండల కమిటీ ఆర్టిఐ బలోపేతానికి కృషి చేయాలని ఆయన ఈ సందర్భంగా మండల కమిటీకి పిలుపునిచ్చినారు. ఈ సందర్భంగా కోదాడ నియోజకవర్గ ఇన్చార్జ్ గడ్డం అంజి మాట్లాడుతూ.. సూర్యాపేట జిల్లా సమాచార హక్కు రక్షణ చట్టం 2005 అధ్యక్షుడు డాక్టర్ నవీన్ తేజ ఆదేశాల మేరకు ఆయా మండల కమిటీలను ఏర్పాటు చేసుకున్నట్లు ఆయన తెలిపారు. మునగాల నూతన మండల కమిటీ సభ్యులకు ఈ సందర్భంగా ఆయన పలు సూచనలు చేశారు. మునగాల మండలంలో ఆర్టిఐ బలోపేతానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చినారు. అనంతరం జిల్లా పొలిటికల్ కన్వీనర్ బద్దంరాజు కృష్ణ ప్రసాద్, కోదాడ నియోజకవర్గ ఇన్చార్జ్ గడ్డం అంజి,లను మునగాల మండలకమిటీఆధ్వర్యంలో ఘనంగా సన్మానించినారు.



## రేడియం స్టిక్కర్ల విధానాన్ని రద్దు చేయాలని ఎమ్మెల్యే కి వినతిపత్రం అందజేత

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఏప్రిల్ 09**

మునగాల:రవాణా రంగంపై మోయలేని భారంగా మారినా రేడియం స్టిక్కర్ల విధానాన్ని రద్దుచేసి తమను ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర లారీ అసోసియేషన్ చైర్మన్ రామినేని శ్రీనివాసరావు ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డిని కోరారు. గురువారం కోదాడ పట్టణంలో లారీ అసోసియేషన్ నాయకులతో ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెయ్యి రూపాయలు విలువ చేసే రేడియం స్టిక్కర్లను ప్రభుత్వం క్యూఆర్ కోడ్ ల పేరిట ఐదు నుంచి ఆరు వేల రూపాయలు వసూలు చేయడంతో అన్ని వాహనాల యజమానులతో పాటు ముఖ్యంగా లారీ యజమానులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆమె దృష్టికి తీసుకువెళ్లారు. గత ఎన్నికల్లో తాము కాంగ్రెస్ పార్టీకి అన్ని విధాలుగా అండగా నిలిచామని గుర్తు చేశారు. వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి రేడియం స్టిక్కర్ల విధానాన్ని రద్దు చేయాలని కోరారు. లేనిపక్షంలో తమ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు, ధర్నాలు నిర్వహిస్తామని తెలిపారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి తమ న్యాయమైన సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లారీ అసోసియేషన్ నాయకులు పైడిమర్రి వెంకటనారాయణ, యలమందల నరసయ్య, పెద్ది అంజయ్య, దొంగరి శ్రీను, గౌస్, చంద్రమౌళి, బాబా,తదితరులు లారీ యజమానులు పాల్గొన్నారు.



## బాధితుల వద్ద నుండి రెండు కేసులు నమోదు చేసిన మునగాల పోలీసులు.

**బాధితులఫిర్యాదు మేరకు ఇంటి వద్దనే ఎఫ్ఐఆర్ నమోదు కాపీ**

**ఎస్సై బి ప్రవీణ్ కుమార్**

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఏప్రిల్ 09**

మునగాల:మండలపరిధిలోని కోదండరామాపురం గ్రామంలో ఒక ఇంట్లోకి అక్రమంగా వచ్చి బూతులు తిడుతున్నాడు అని గ్రామానికి చెందిన వ్యక్తి ఒకతను డయల్ 100 ద్వారా పోలీసులకు పిర్యాదు చేశారు. పిర్యాదు పై స్పందించిన మునగాల పోలీస్ కొదండరమపురం గ్రామంలో సంఘటన స్థలాన్ని సందర్శించి బాధితుల నుండి ఫిర్యాదు తీసుకుని బాధితుల వద్దనే కేసు నమోదు చేసి బాధితులకు ఎఫ్ఐఆర్ కాపీని అందజేశారు. అలాగే మండల పరిధికి చెందిన వృద్ధ దంపతులు మునగాల నుండి నరసింహులగూడెం గ్రామం వెళ్ళడానికి టీవీఎస్ మోటార్ సైకిల్ పై జాతీయ రహదారి 65 పై మొద్దులచెరువు స్టేజి వద్ద రోడ్డు దాటుతుండగా ప్రమాదానికి గురయ్యారు. డయల్ 100 ద్వారా సమాచారం అందుకున్న సంఘటన స్థలానికి చేరుకుని బాధితులను ఆసుపత్రికి తరలించి సంఘటన స్థలం వద్ద నుండి కేసు నమోదు చేశారు.బాధితుల ఇంటి వద్ద నుండే కేసు నమోదు అనే కార్యక్రమం ఫిర్యాదుదారులకు ఎంతో ఉపయోగపడుతుందని మహిళా, వృద్ధులు,పిల్లల,పట్ల వేదింపులు, రోడ్డుప్రమాదాలు, భౌతిక దాడులు, దొంగతనాలు, అట్రాసిటీ సంబంధ ఫిర్యాదుదారుల్లో పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా,సంఘటనలపై పోలీసులకు సమాచారం అందించిన వెంటనే బాధితుల ఇండ్లకు వెళ్లి ఫిర్యాదు స్వీకరించి అక్కడే కేసు నమోదు చేసి కేసు పత్రాలను బాధితులకు అందిస్తున్నామని ఎస్సై బి ప్రవీణ్ కుమార్ తెలిపారు.



## ఎన్నికల్లో ఎస్సీలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి.

**హామీలు అమలు చేయాలంటూ ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేత..**

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఏప్రిల్ 09**

మునగాల:కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఎస్సీలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డికి గురువారం తెలంగాణ ఎమ్మార్పీఎస్ నాయకులు వినతి పత్రాన్ని అందించారు. రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న మాదిగ ఆదేశాల మేరకు కోదాడలో ఎమ్మార్పీఎస్ నియోజకవర్గం ఇన్చార్జి బచ్చలకూరి నాగరాజు మాదిగ ఆధ్వర్యంలో కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు చింతాబాబు మాదిగ, జిల్లా అధ్యక్షులు పల్లెటి లక్ష్మణ్ మాదిగలు ఎమ్మెల్యేను కలిసి తమకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. చేవెళ్ల డిక్లరేషన్ లో పెట్టిన విధంగా ఎస్సీలకు అంబేద్కర్ అభయాసం పథకం కింద 12 లక్షల రూపాయలు అందివ్వాలని, అదేవిధంగా ఎస్సీ కార్పొరేషన్ కు 15వేల కోట్ల రూపాయలు కేటాయించి అర్హులైన వారికి సబ్సిడీ రుణాలు అందించాలన్నారు. అసైన్డ్ భూములను అమ్ముకునే విధంగా హక్కు కల్పించడంతోపాటు పారిశుద్ధ కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కలకొండ ఆదినారాయణ , రాష్ట్ర సహాయ కార్యదర్శి పోలంపల్లి శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి బాణాల అబ్రహం,జిల్లా ఉపాధ్యక్షులు కందుకూరి నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి బొల్లె పోగు స్వామి, ఎం ఎస్ ఎఫ్ నాయకులు పిడమర్తి బాబురావు,తదితరులు పాల్గొన్నారు.




## ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు మేలు జరిగే విధంగా చూడాలి

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.**

**నీలగిరి వార్త, సూర్యాపేట:**

ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు మేలు జరిగే విధంగా చూడాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. గురువారం సూర్యాపేట రూరల్ మండలం ఎర్కారం గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి తో కలిసి కలెక్టర్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. తదుపరి పత్రికా విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 281 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని, వడ్ల మిల్లులను కూడ గుర్తించడం జరిగిందని, కొనుగోలు కేంద్రాలకు వ్యవసాయ శాఖ అంచనాల ప్రకారం 4 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం రావచ్చుని, ఈ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో బేసిక్ మౌలిక సదుపాయాలైన వేయింగ్ మిషన్లు, మాయిశ్చరైజింగ్ మిషన్లు, త్రాగునీరు, టెంట్లు, వర్షాలు వస్తే అత్యవసరం పరిస్థితులలో టార్పలిన్ పట్టాలు, ట్యాజింగ్ మిషన్లు, సన్న వడ్ల కొనుగోలు కేంద్రాలలో కాలిబర్ స్కేల్స్ ఏర్పాటు చేశామని, 2,3 మండలాలకు కలిపి ఒక ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్ ను ఏర్పాటు చేశామని , జిల్లాస్థాయిలో కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని, దీనిని జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ జిల్లాస్థాయిలో ధాన్యం కొనుగోలును పర్యవేక్షిస్తారని అలాగే మండల స్థాయిలో ధాన్యం కొనుగోలు కమిటీని ఏర్పాటు చేశామని వీరు ఆయా మండలాల పరిధిలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పర్యవేక్షిస్తారని, కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా వెంటనే కాంటాలు వేయాలని సూచించారు. అకాల వర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున రైతులను ముందుగానే అప్రమత్తం చేయాలని తెలిపారు. ఆలస్యం లేకుండా 2--3 రోజుల్లో వరి ధాన్యానికి కాంటాలు పూర్తి చేయాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకోవాలని పిఎసిఎస్ అధికారులను కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లై అధికారులు మోహన్ బాబు, శ్రీధర్, జిల్లా కోపరేటివ్ అధికారి ప్రవీణ్ కుమార్ , టిఐసి చైర్మన్ అంజయ్య, సివొ శ్యాంసుందర్ రెడ్డి, వెన్న వెంకటరెడ్డి, పిఎసిఎస్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.




## పార్క్ లు పిల్లల మానసిక వికాసానికి తోడ్పడాలి.

**నగర మేయర్ గుండు సుధారాణి.**

**డబ్ల్యూ ఆర్ ఐ ప్రతినిధులతో దృశ్య మాధ్యమ సమావేశం.**

**నర్చరింగ్ నైబర్‌హుడ్ 2.0 కార్యక్రమం లో భాగం గా నగరం లోని పార్క్ లలో రక్షణ చర్యలు**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**



పార్క్ లు పిల్లల మానసిక వికాసానికి తోడ్పడాలని నగర మేయర్ గుండు సుధారాణి అభిప్రాయ పడ్డారు. గురువారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని మేయర్ కాన్ఫరెన్స్ హాల్ లో నర్చరింగ్ నైబర్‌హుడ్ 2.0 కార్యక్రమం లో భాగం గా డబ్ల్యూ ఆర్ ఐ ప్రతినిధులతో ఏర్పాటు చేసిన దృశ్య మాధ్యమ సమావేశం లో మేయర్ పాల్గొని సమర్థవంతం గా చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ నర్చరింగ్ నైబర్‌హుడ్ 2.0 కార్యక్రమం లో భాగం గా ఇంజనీరింగ్, హార్టికల్చర్ విభాగాలకు చెందిన అధికారులకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని బాల్యదశ అభివృద్ధికి, తల్లిదండ్రుల శ్రేయస్సుకు తోడ్పడే సానుకూల అంశాలను (ప్రవర్తనలను) ప్రోత్సహించే దిశగా, సామాజిక ప్రవర్తన మార్పు, భావప్రసార దృక్పథంపై అవగాహన పెంచుకోవడంలో భాగం గా పార్క్ లలో ఆడుకునే పిల్లల రక్షణకు చేపట్టాల్సిన చర్యకు ఉపయోగించే ఆట వస్తువులకు సంబంధించి అంతర్జాతీయ స్థాయిలో కొన్ని నియమ నిబంధనలు ఉన్నాయని వాటిని దేశ వ్యాప్తం గా పలు నగరాల్లో అమలు చేస్తున్నారనీ నగరం లో కూడా వాటిని అమలు చేయాల్సిన అవసరం ఉందని తొలి దశలో నగరం లోని బాలసముద్రం చిల్డ్రన్ పార్క్, సుందరయ్య నగర్ పార్క్, కీర్తి నగర్ పార్క్ లలో అమలు చేయడానికి డబ్ల్యూ ఆర్ ఐ వారు డిజైన్ లను అందిస్తారని కార్పొరేషన్ వాటికి నిధులను అందజేసి ఏర్పాటు చేస్తుందని, ఇందుకోసం హార్టికల్టర్, ఇంజనీరింగ్ విభాగాల అధికారులకు క్షేత్ర స్థాయి లో వీటి ఏర్పాటు పై ప్రత్యక్షం గా శిక్షణ అందిస్తారని ఇందులో భాగం గా వాటి అమరికలో లోపాలు ఉంటే సూచించి సరి చేస్తారని, పిల్లలు ఆకట్టుకునే విధం గా ఉండే చక్కని డిజైన్ లను సూచించాలని వడ్డేపల్లి బండ్ పై ఈట్ స్ట్రీట్ ఏర్పాటు చేయనున్న నేపథ్యం లో అట్టి డిజైన్ లను మేయర్ స్క్రీన్ పై పరిశీలించారు. ఈ సమావేశం లో సి హెచ్ ఓ రమేష్, హెచ్ ఓ లక్ష్మారెడ్డి ఈ ఈ లు రవి కుమార్ సంతోష్ బాబు మాధవి లత మహేందర్ డి ఈ లు రాజ్ కుమార్ కార్తీక్ రెడ్డి రంగారావు రాగి శ్రీకాంత్ సతీష్ డబ్ల్యూ ఆర్ ఐ ప్రతినిధులు జాహ్నవి ఏలైన్ లతో పాటు ఏ ఈ లు హార్టికల్టర్ అసిస్టెంట్ లు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు సెంటర్లను ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు.

నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం.

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం లో ధాన్యం కొనుగోలు సెంటర్లను ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు బోదుల బండ రాజరాంపేట ముజ్జు గూడెం పైనంపల్లి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో సర్పంచులు కట్టికూల నాగార్జున అమర గాని ఎల్లయ్య సొసైటీ మాజీ చైర్మన్ అనంతు కాశయ్య రైతులు నాయకులు పాల్గొన్నారు ఏవో రాధ సొసైటీ పర్సనల్ ఇన్చార్జులు రాజశేఖర్ రవి సి ఓ లు వెంకటరత్నం రామ్ కోటయ్య జగదీష్ నాగేశ్వరావు నాయకులు వేగినాటి లక్ష్మీ నరసయ్య నల్లని మల్లికార్జున బాలాజీ తదితర నాయకులు రైతులు పాక్న?గోన్నారు



## ప్రధానోపాధ్యాయుడు ఓదార్యం..విద్యార్థులకు ముందస్తుగా బ్రేక్ఫాస్ట్ కట్టుకాచారాం ఉపాధ్యాయుల కు ప్రశంసలు.

నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం...

ఖమ్మం జిల్లా నెలకొండపల్లి మండల ప్రభుత్వ పాఠశాలలో వచ్చే ఏడాది నుంచి విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్ ను అందించేందుకు ప్రభుత్వం కార్యకరణ ను రూపొందించారు. విద్యార్థుల పరిస్థితిని అర్థం చేసుకుని స్థానిక పాఠశాల, ప్రధానోపాధ్యాయుడు సొంత ఖర్చుతో విద్యార్థులకు బ్రేక్ఫాస్ట్ ను అందిస్తున్నారు...నెలకొండపల్లి మండలం లోని కట్టుకాచారం ప్రభుత్వ పాఠశాల లో విద్యార్థులకు ముందస్తుగా బ్రేక్ ఫాస్ట్ పథకం ను ప్రవేశపెట్టారు. వేసవి సీలవులు కావటంతో ఒక్కపూలు పాఠశాల నిర్వహిస్తున్నాడు. అదే సమయంలో తల్లిదండ్రులు పనులకు తెల్లవారు జాము నుంచే వెళ్లటంతో విద్యార్థులు ఆకలి తో బడికి వస్తున్న విషయం ను గ్రహించిన స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామదాసు సొంత ఖర్చులతో ప్రతీ రోజు బ్రేక్ఫాస్ట్ ను అందిస్తున్నారు. పాఠశాలలు ముగిసే వరకు ప్రతీ రోజు రోజుకో రకం బ్రేక్ఫాస్ట్ ను అందించనున్నట్లు తెలిపారు. తన సొంత ఖర్చులతో 40 మంది విద్యార్థులకు ప్రతీ రోజు బ్రేక్ఫాస్ట్ ను అందించే ఏర్పాట్లు చేశారు. విషయం ను తెలుసుకున్న మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల కు చేరుకుని ఉపాధ్యాయు లను అభినందించారు. ఇటీవల ఈసీఆర్ లో జిల్లా స్థాయిలో ప్రతిభ చూపి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న రామదాసును గ్రామస్తులు అభినందించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఇటిక్యాల సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ గోవిందరాజుల స్వామి బ్రహ్మోత్సవాల్లో చివరి ఘట్టం వైభవంగా పుష్పయాగం.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

ప్రసిద్ధ శ్రీ గోవిందరాజుల స్వామి బ్రహ్మోత్సవాల్లో చివరి ఘట్టం స్వామివారి పుష్పయాగంతో ఆలయ స్థానాచార్యులు వరయోగుల వేణు మాధవ స్వామి, ప్రధాన అర్చకులు శ్రీకాంత్ స్వామి, ముఖ్య అర్చకులు జగన్నాథం వేణు స్వామి, వరయోగుల అరుణ్ స్వామి, కురుమాచలం హేమంత్ స్వామి, శ్రవణ్ స్వామి ,సారధ్యంలో పూజాది కార్యక్రమములు వైభవముగా నిర్వహించారు ,ఆలయ కార్యనిర్వహాధికారి అద్దంకి నాగేశ్వరరావు, స్థానిక కార్పొరేటర్ చింతాకుల అనిల్ కుమార్, ముదిరాజ్ రథసారథి చింతాకుల సునీల్ ఆధ్వర్యంలో శ్రీ తోరణాల పద్మజా శిష్య బృందం చే సంగీత కచేరి స్వామి వారి భక్తి గానామృతాలతో భక్తులను మంత్రముగ్ధులను చేశారు, కార్పొరేటర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ శ్రీ గోవిందరాజస్వామి బ్రహ్మోత్సవాలలో ముందుండి నడిపించి నా ఆలయ ఈవో నాగేశ్వరరావు, ముదిరాజ్ రథసారదులు చింతాకుల సునీల్, ముదిరాజ్ రథసారదులు ,ఆలయ స్థానాచార్యులు, అర్చక బృందం, చైర్మన్ మరిపెల్లి సంజీవరావు, ధర్మకర్తలు, గోవిందాద్రి సేవాదళ్ బృందం, ఆలయ సిబ్బంది, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ వారి సిబ్బంది, కరెంటు ఏఈలు, వారి సిబ్బంది ,పారిశుద్ధ కార్మికులు, పుర ప్రముఖులు, ప్రజలు, మహిళా మణులు, దాతలు, యువకులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు, అనంతరం ఈ బ్రహ్మోత్సవాలలో సేవలు అందించిన ప్రతి ఒక్కరికి స్వామివారి శేష వస్త్రంతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పరిష శ్రీనివాస్, గోపి, చందర్, గణేష్, మహేష్, సాగర్, వెంకట్, శ్యామ్, అరుణ్, శివ, శ్రీనివాస్, యాకయ్య ,వేణు, నరహరి ,మధు ,సత్యం, ధనలక్ష్మి, శ్రీదేవి ,వాణి ,అరుణ, సుజాత ,మంజుల, సునీత, సరిత, జ్యోతి, స్వామి, సుమలత, కలమ్మ, తదితరులు పాల్గొన్నారు.



## మార్కెట్లో రైతుల సరుకులన్నింటికీ జండా పాటను అమలు చేయాలి.

మిర్చి క్వింటాకు 25వేల రూపాయల మద్దతు ధర ప్రకటించాలి.

ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్.

ఎనుమాముల మార్కెట్ ను సందర్శించిన ఏఐకేఎఫ్ ప్రతినిధి బృందం.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

మార్కెట్లో రైతులు సరుకులను అమ్మే సందర్భంలో నిర్ణయించే జెండా పాటను సరుకులన్నింటికీ అమలు చేసి దోపిడిని నివారించాలని, మిర్చికి క్వింటాకు 25వేల రూపాయల కనీస మద్దతు ధర ప్రకటించి రైతులను ఆదుకోవాలని ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు.గురువారం అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకెఎఫ్) రాష్ట్ర ప్రతినిధి బృందం వరంగల్ ఏనుమాముల మార్కెట్ ను సందర్శించి పంటల క్రయవిక్రయాలను, రైతుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అడిషనల్ డైరెక్టర్ లక్ష్మణుడు, డి ఎం ఓ సురేఖ, మార్కెట్ కార్యదర్శి మల్లేశంలకు మెమోరాండం ఇచ్చారు. ఈ సందర్భంగా ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టించి అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి ప్రకృతి వైపరీత్యాలను తట్టుకొని పంటలు పండిస్తే మార్కెట్లో సరైన ధర రాక తీవ్రంగా నష్టపోయి ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో రైతులు తీసుకువచ్చిన మిర్చి పంటకు జెండా పాట పేరుతో కేవలం కొద్ది మంది రైతుల సరుకులకే అమలు చేసి మెజారిటీ రైతాంగానికి జెండా పాట కంటే అధిక వ్యత్యాసంతో కొనుగోలు చేస్తూ రైతులకు తీవ్రమైన నష్టాన్ని చేకూర్చుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మిర్చి కొనుగోళ్లకు ఎలాంటి ప్రమాణాలు లేకపోవడంతో వ్యాపారులు ఖరీదుదారులు తమ ఇష్టానుసారంగా ధరలను నిర్ణయిస్తున్నారని అంతర్జాతీయ మార్కెట్లో మిర్చికి మంచి



డిమాండ్ ఉన్నదని అదే సందర్భంలో గతంతో పోల్చితే పంట విస్తరణ దిగుబడి తగ్గిందని ఇలాంటి పరిస్థితుల్లో కుంటి సాకులతో రైతులు పండించిన మిర్చికి ధరను తగిన స్థాయిలో నిర్ణయించకపోవడం అన్యాయం అన్నారు. అందుకని కనీసం జెండా పాటనైనా కొద్దిపాటి వ్యత్యాసంతో రైతులందరికీ సరుకులకు అమలు చేసి న్యాయం చేయాలని, అలాగే మిర్చికి కనీస మద్దతు ధర కింటాకు 25 వేల రూపాయలు ప్రకటించి ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మార్కెట్లో రైతుల పంటలను తక్కువ ధరకు కొనుగోలు చేసి నష్టపరిచి మోసం చేసే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్ రెడ్డి హంస రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కుసుంబా బాబురావు జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ ఇస్మాయిల్ ఏఐసిటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ముక్కెర రామస్వామి సుంచు జగదీశ్వర్ రైతు సంఘం నాయకులు మంద రవి కర్ర రాజిరెడ్డి ఐతం నాగేష్ మొగిలి శ్రీనివాస రావు పరిమళ గోవర్ధన్ రాజు సోమిడి రవి పేర బోయిన ఐలోని నరసయ్య ప్రభాకర్ లతోపాటు రైతులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ హెచ్ఐవి ఎయిడ్స పై అవగాహన కలిగి ఉండాలి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన హెచ్ఐవి ఎయిడ్స్ అవగాహన ర్యాలీ కె ఎం సి నుండి ఎంజీఎం హాస్పిటల్ కూడలి వరకు నిర్వహించడం జరిగినది . ఈ కార్యక్రమ ముఖ్య అతిథి గౌరవ జిల్లా కలెక్టర్ సత్య శారద మాట్లాడుతూ ప్రజలందరూ హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన కలిగి తగు జాగ్రత్తలు తీసుకొని హెచ్ఐవి బారిన పడకుండా ఉండాలని ఎవరైనా బాధితులు కనుక ఉంటే మంచి ఆహారా అలవాట్లతో , పాటు గవర్నమెంట్ హాస్పిటల్లో అందిస్తున్న రిట్రో వైరల్ ాాతెరఫీ మందులతో హ్యాపీగా బతకచ్చని అన్నారు . ఈ సందర్భంగా హెచ్ఐవి ఎయిడ్స్ పై గత 20 సంవత్సరాలుగా ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్న కొడిమాల శ్రీనివాసరావు ( స్టేట్స్ రిసోర్స్ పర్సన్ రెడ్ రిబ్బన్ క్లబ్స్ యూత్ పర్ సొసైటీ ) రూపొందించిన 87 ఫీట్ల రెడ్ రిబ్బన్ రక్త బిందువు, ఎయిడ్స్ సింబల్సతో ర్యాలీలో పాల్గొని నగర ప్రజలను చాలా ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావును గౌరవ వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద , అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి ,డాక్టర్ సాంబశివరావు తోపాటు జిల్లా అధికారులందరూ అభినందించారు, కోడిమాల శ్రీనివాసరావు( హెచ్ఐవి ఎయిడ్స్ స్టేట్స్ రిసోర్స్ పర్సన్) మాట్లాడుతూ హెచ్ఐవి అంటూ వ్యాధి కాదని -అంటించుకునే వ్యాదని ఈ వ్యాధి నుండి కాపాడుకోవాలంటే చెడు అలవాట్లు లోను కాకుండా భారతీయ సంస్కృతిని పాటించి సురక్షితమైన శృంగారం, కలుషితం లేని రక్తం, కలుషితం కానీ చిరంజీలు ,నీడిల్స్ ఇతర బ్లేడ్స్ వాడి హెచ్ఐవి బారిన పడకుండా ఉండాలని ,ముఖ్యంగా యువత ఇతర చెడు వ్యసనాలకు దూరంగా ఉండి లక్ష్యసాధన కోసం ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ ఫర్ సొసైటీ బాధ్యులు దేవి శ్రీ ప్రసాద్ ,శివరాజ్, రిత్విక్ ,రోహిత్, విష్ణు, ఎన్జీవోస్ రేణుక, ప్రవళిక, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## అత్యాచారం కేసులో కార్పొరేటర్ భర్తకు పదేళ్ల జైలు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త



వరంగల్ నగరంలోని మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో 2021లో నమోదైన అత్యాచారం కేసులో స్థానిక కార్పొరేటర్ భర్తకు న్యాయస్థానం పదేళ్ల జైలు శిక్ష ఖరారు చేసింది. ఓ యువతిని మోసం చేసి అత్యాచారానికి పాల్పడినట్లు నేరం రుజువు కావడంతో వరంగల్ ఎల్లంబజార్ కు చెందిన ప్రధాన నిందితుడు ఆకుతోట శిరీష్ కు పదేళ్ల జైలు శిక్షతో పాటు యాభై ఐదు వేల రూపాయల జరిమానా విధిస్తూ వరంగల్ ఒకటో అదనపు సెషన్స్ న్యాయమూర్తి ప్రేమలత తీర్పు వెలువరించారు. ఇదే వ్యవహారంలో నిందితుడికి సహకరించిన అతని తండ్రి ఆకుతోట సుధాకర్ కు వెయ్యి రూపాయల జరిమానా విధించారు.

## ప్రజా కవి వీరబాబు కు ఘన సన్మానం

నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం.

ఖమ్మం జిల్లా నెలకొండపల్లి మండలం ప్రముఖ ప్రజా కవి చిలకబత్తిని వీరబాబు ను ఘనంగా సన్మానించారు. మండలి వెంకటకృష్ణారావు శత జయతి ఉత్సవాల సందర్భంగా -నిర్వహించిన కవి సమ్మేళనం లో తన ప్రతిభ ను చూపారు. దీంతో నిర్వహాకులు ఉత్తమ కవిగా ఎంపిక చేసి అవార్డు ను అందుకున్నారు. ప్రపంచ శాంతి కాంకిస్తూ తన కవిత్వతంతో విశేషంగా ఆకట్టుకున్నారు. ఈ మేరకు ప్రపంచ రచయితల సంఘం గౌరవ అధ్యక్షుడు బుద్ధప్రసాద్ చేతుల మీదుగా అవార్డు ను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు గుత్తికొండ సుబ్బారావు.. సాధనాల నాయుడు. లెనిన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు...




## నేడు మంత్రి పొంగులేటి పర్యటన

నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం.



ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం లో రాష్ట్ర రేవిన్యూ, గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నేలకొండపల్లి, కూసుమంచి మండలాలలో శుక్రవారం పర్యటించనున్నట్లు జిల్లా కాంగ్రెస్ నాయకులు కొడాలి గోవిందరావు తెలిపారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు... కుసుమంచి మండలంలో వెంకటాపురం లో ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవం, చేగొమ్మలో సోసైటీ గోదాం ప్రారంభం, కూసుమంచి క్యాంపు కార్యాలయం లో సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందించనున్నట్లు తెలిపారు నెలకొండపల్లి మండలం లోని కోనాయిగూడెం లో గురుకుల పాఠశాల భవనల మరమ్మతుల కు శంఖుస్థాపన చేస్తారు. రోడ్డు ప్రమాదంలో పడ్డ కాంగ్రెస్ చెందిన సి సీతారావమ్మ కుటుంబాన్ని పరామర్శించనున్నట్లురోడ్డు ప్రమాదంలో గాయపడ్డ కాంగ్రెస్ నాయకురాలు పాకనాటి సంగీత ను అదే విధంగా ఇటీవల మృతి చెందిన సిలివేరు సీతారావమ్మ కుటుంబాన్ని పరామర్శించనున్నట్లు తెలిపారు. నేలకొండపల్లి లో సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేస్తారని తెలిపారు. మండలంలోని నాచేపల్లి, భైరవునిపల్లి, గువ్వలగూడెం. అప్పలనరసింహాపురం, కట్టుకాచారం గ్రామాలలో పలు కార్యక్రమాలలో పాల్గొంటారని తెలిపారు. కావున్నా కార్యకర్తలు, నాయకులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొని పర్యటన ను విజయవంతం చేయాలని కోరాడు.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga

## 35వ డివిజన్ కాంటెస్ట్ డ్ కార్పొరేటర్ క్యాండిడేట్ మెరుగు అశోక్ ఆధ్వర్యంలో.

## శివనగర్ ప్రధాన రహదారిలో చలివేంద్రం ఏర్పాటు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

శివనగర్ ప్రధాన రహదారి,పల్లవి హాస్పిటల్ వద్ద... మేరుగు అశోక్ ఆధ్వర్యంలో చలి వేంద్రం ఏర్పాటు... 35 డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ కాండిడేట్ మేరుగు అశోక్ ఆధ్వర్యంలో స్థానిక ప్రజలకు, ప్రయాణికులకు వేసవిలో దాహార్తిని తీర్చేందుకు చలి వేంద్రం ఏర్పాటు చేశారు. మేరుగు అశోక్, మరియు దనమైసమ్మ దేవాలయం అధ్యక్షులు తోట బాబన్న, 35 పద్మశాలి అధ్యక్షులు గడ్డం రవి రిబ్బన్ కట్ చేసి చలి వేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా మేరుగు అశోక్ మాట్లాడుతూ... ఎండాకాలం మండే ఎండలు ఉన్నందున.. శివనగర్ ప్రజలకు నీటి ఏద్దడి రాకుండా, త్రాగడానికి మంచి క్రమంతప్పకుండా వదలలని అధికారులను కోరారు. ఎండలు బాగా ఉన్నందున పిల్లలు, వృద్ధులు జాగ్రత్తగా ఉండాలని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దలు బజ్జూరి అంజయ్య, తొగరు వేణు, నీలం సమ్మయ్య,బిల్లా రాజు, కొత్తగట్టు శ్యామ్, మెంగని రాజు, చిర్ర రాజేష్ ఖన్నా, పిన్నిరెడ్డి ప్రణీత్ రెడ్డి, అంకతి అఖిల్, గడ్డం సాయి విక్షిత్, రాహుల్, యూసుబ్, పెండ్యాల యుగంధర్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.






## 32వ డివిజన్ లోని బీ ఆర్ నగర్ రాజీవ్ కాలనీ రాజీవ్ గృహకల్ప ప్రాంతంలో.

### బొడ్రాయి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక కార్పొరేటర్ అల్లం పద్మా రవి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

బుధవారం 32 వ డివిజన్లో లోని బి ఆర్ నగర్ రాజీవ్ కాలనీ రాజీవ్ గృహకల్ప వద్ద ఏర్పాటుచేసిన బొడ్రాయి భూమి పూజ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ పల్లం పద్మా రవి పాల్గొని భూమి పూజ చేయడం జరిగింది ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రాష్ట్ర దేవాదాయ శాఖ మాత్యులు కుండా సురేఖ మురలీధర్ గ్రామ దేవతఆశీస్సులతో ఈప్రజలు సుఖ సంతోషాలతో అష్ట ఆరోగ్యాలతో సిరి సంపదలతో విరజిల్లాలని అన్నారుఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కతర్శాల వేణు నాగపురి సంజయ్ బాబు కుసుమ సతీష్ కమిటీ సభ్యులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు .



## విద్యుత్ వైర్ల తొలగింపుతో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ఊపిరి.

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

### ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చొరవతో శాశ్వత పరిష్కారం

### కృతజ్ఞతలు తెలిపిన ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారురాలు బింగి రేణుక



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని కోరుట్ల రోడ్ భీమేశ్వర ఫంక్షన్ హాల్ సమీపంలో ప్రమాదకరంగా వెళ్లిన విద్యుత్ వైర్లు కారణంగా ఆగిపోయిన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ఊరట లభించింది.. లబ్ధిదారురాలు బింగి రేణుకకు మంజూరైన ఇందిరమ్మ ఇంటి పైనుండి విద్యుత్ లైన్ వెళ్లడంతో పనులు నిలిచిపోయాయి. సమస్య పరిష్కారం కోసం రేణుక ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, వార్డు కౌన్సిలర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. దీనిపై స్పందించిన ఆది శ్రీనివాస్, టీఎస్ ఎన్‌పీడీసీఎల్ అధికారులతో ఫోన్లో మాట్లాడి వెంటనే చర్యలు తీసుకునేలా ఆదేశించారు. గురువారం టీఎస్ ఎన్పీడీసీఎల్ అధికారులు ప్రమాదకర విద్యుత్ లైన్‌ను తొలగించడంతో ఇంటి నిర్మాణానికి ఉన్న అడ్డంకి తొలగిపోయింది. సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడంతో లబ్ధిదారురాలు రేణుక ఊపిరి పీల్చుకున్నారు. సమస్యను పరిష్కరించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు, వార్డు కౌన్సిలర్ సంగీత-శ్రీకాంత్ కు బింగి రేణుక కృతజ్ఞతలు తెలిపారు.

# పార్క్ లు పిల్లల మానసిక వికాసానికి తోడ్పడాలి.


### నగర మేయర్ గుండు సుధారాణి.

### డబ్ల్యూ ఆర్ ఐ ప్రతినిధులతో దృశ్య మాధ్యమ సమావేశం.

### నర్చరింగ్ నైబర్‌హుడ్ 2.0 కార్యక్రమం లో భాగం గా నగరం లోని పార్క్ లలో రక్షణ చర్యలు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

పార్క్ లు పిల్లల మానసిక వికాసానికి తోడ్పడాలని నగర మేయర్ గుండు సుధారాణి అభిప్రాయ పడ్డారు. గురువారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని మేయర్ కాన్ఫరెన్స్ హాల్ లో నర్చరింగ్ నైబర్‌హుడ్ 2.0 కార్యక్రమం లో భాగం గా డబ్ల్యూ ఆర్ ఐ ప్రతినిధులతో ఏర్పాటు చేసిన దృశ్య మాధ్యమ సమావేశం లో మేయర్ పాల్గొని సమర్థవంతం గా చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ నర్చరింగ్ నైబర్‌హుడ్ 2.0 కార్యక్రమం లో భాగం గా ఇంజనీరింగ్, హార్టికల్చర్ విభాగాలకు చెందిన అధికారులకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని బాల్యదశ అభివృద్ధికి, తల్లిదండ్రుల శ్రేయస్సుకు తోడ్పడే సానుకూల అంశాలను (ప్రవర్తనలను) ప్రోత్సహించే దిశగా, సామాజిక ప్రవర్తన మార్పు, భావప్రసార దృక్పథంపై అవగాహన పెంచుకోవడంలో భాగం గా పార్క్ లలో ఆడుకునే పిల్లల రక్షణకు చేపట్టాల్సిన చర్యకు ఉపయోగించే ఆట వస్తువులకు సంబంధించి అంతర్జాతీయ స్థాయిలో కొన్ని నియమ నిబంధనలు ఉన్నాయని వాటిని దేశ వ్యాప్తం గా పలు నగరాల్లో అమలు చేస్తున్నారనీ నగరం లో కూడా వాటిని అమలు చేయాల్సిన అవసరం ఉందని తొలి దశలో నగరం లోని బాలసముద్రం చిల్డ్రన్ పార్క్, సుందరయ్య నగర్ పార్క్, కీర్తి నగర్ పార్క్ లలో అమలు చేయడానికి డబ్ల్యూ ఆర్ ఐ వారు డిజైన్ లను అందిస్తారని కార్పొరేషన్ వాటికి నిధులను అందజేసి ఏర్పాటు చేస్తుందని, ఇందుకోసం హార్టికల్టర్, ఇంజనీరింగ్ విభాగాల అధికారులకు క్షేత్ర స్థాయి లో



వీటి ఏర్పాటు పై ప్రత్యక్షం గా శిక్షణ అందిస్తారని ఇందులో భాగం గా వాటి అమరికలో లోపాలు ఉంటే సూచించి సరి చేస్తారని, పిల్లలు ఆకట్టుకునే విధం గా ఉండే చక్కని డిజైన్ లను సూచించాలని వడ్డేపల్లి బండ్ పై ఈట్ స్ట్రీట్ ఏర్పాటు చేయనున్న నేపథ్యం లో అట్టి డిజైన్ లను మేయర్ స్క్రీన్ పై పరిశీలించారు. ఈ సమావేశం లో సి హెచ్ ఓ రమేష్, హెచ్ ఓ లక్ష్మారెడ్డి ఈ ఈ లు రవి కుమార్ సంతోష్ బాబు మాధవి లత మహేందర్ డి ఈ లు రాజ్ కుమార్ కార్తీక్ రెడ్డి రంగారావు రాగి శ్రీకాంత్ సతీష్ డబ్ల్యూ ఆర్ ఐ ప్రతినిధులు జాహ్నవి ఏలైన్ లతో పాటు ఏ ఈ లు హార్టికల్టర్ అసిస్టెంట్ లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు విద్యాసంస్థలు సేవ మరిచి స్వాహా చేస్తున్నాయి.

### తాళ్ల పెల్లి అరుణ్ సమాచార హక్కు వికాస సమితి హనుమకొండ జిల్లా అధ్యక్షులు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేటు విద్యాసంస్థలు సేవ చేస్తామని అనుమతులు పొందిన ప్రైవేటు విద్యా సంస్థలు సేవ మార్చి స్వాహా రంగంగా మారడం జరిగిందని సమాచార హక్కు వికాస సమితి అనుమకొండ జిల్లా అధ్యక్షులు అన్నారు. అధిక ఫీజులతో దోచుకోవడానికి అనుమతులు పొందినట్లుగా తమ ఇష్టారాజ్యంగా అధిక ఫీజులు దండుకుంటూ, బుక్స్ యూనిఫామ్ షూ బెల్ట్ బ్యాటరీ.. స్పెషల్ క్లాసులు, వివిధ కోర్సుల శిక్షణ రకరకాలుగా పేర్లతో విద్యార్థులు తల్లిదండ్రులు వద్ద నుండి అధికంగా ఫీజుల వసూలు చేస్తున్న విషయం జగమెరిగిన సత్యం, జరుగుతున్న ఈ దోపిడిని అరికట్టడానికి ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం ప్రైవేటు రంగంలో ఉన్న ఈ విద్యను అందించే పాఠశాలల్లో కాలేజీలలో వసూలు చేయి ఫీజులను కట్టడి చేయడానికి ఫీజు రెగ్యులరిటీ కమిటీ ద్వారా ఒక చట్టాన్ని తెచ్చి సమర్థవంతంగా కట్టడి చేయాలని దృఢ సంకల్పముతో విద్యాశాఖ నుండి సూచనలు తీసుకొని డ్రాఫ్ట్ బిల్లు తయారు చేసే ప్రభుత్వం వద్దకు పంపింది. ఈ బిల్లు చట్టంగా రావద్దని, అసెంబ్లీలో ప్రవేశపెట్టకుండా ప్రైవేటు విద్యాసంస్థల యజమాన్యం ప్రభుత్వంలో ఉన్న కొందరు పెద్దల ద్వారా లాభ్యంగాజరుపుతూ జరుపుతూ ఉండడంవల్ల ఈ బిల్లు చట్టంగా రాకుండా విశ్వ ప్రయత్నాలు చేస్తూ కలబాలకు గురి చేయడం ప్రైవేట్ విద్యాసంస్థలు అందరు కలిసి కోట్లల్లో డబ్బులు ఇస్తామని విధంగా పైరవిలో చేస్తున్నారని పత్రికలో వార్తలు వస్తున్నాయి. ఈ బిల్లు రాకుండా అడ్డుకొని ప్రజల నుండి ఇష్టారాజ్యంగా అధిక ఫీజులను వసూలు చేసుకోవడానికి పేద తల్లిదండ్రులపై అధిక భారం మోపడం చేసి వేలకోట్ల సంపాదించుకోవడానికి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ బిల్లు చట్టంగా రావాలని కోరిక ఉన్న ప్రతి తల్లిదండ్రులు సామాజిక కార్యకర్తలు కుల సంఘాలు విద్యార్థి సంఘాలు సామాన్యుల కోసం పోరాడే నాయకులు మీ బిల్లు తన క్షణమే చట్టంగా రావాలని కోరుకునే



ప్రజలందరూ ముందుకు రావాలని సమాచార హక్కు వికాస సమితి కోరుతుందని సమాచార హక్కు వికాస సమితి తాళ్లపల్లి అరుణ్ హనంకొండ జిల్లా అధ్యక్షులు ఒక ప్రకటనలో తెలిపారు.

# వంతుల వారి గ్రామ సేవకులనందరినీ యుధావిధిగా పనుల్లోకి తీసుకోవాలి

### ప్రభుత్వ ఉద్యోగులుగా (జిపిఓలుగా అటెండర్లుగా) వెళ్లిన వారు వంతుల వారి పెండింగ్ డబ్బులు వెంటనే చెల్లించాలి

### సిఐటియు జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ డిమాండ్

### సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టర్కు గ్రామ సేవకుల మెమోరండం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి : నీలగిరి వార్త:**

జిల్లా కలెక్టర్ కి గ్రామ సేవకుల సమస్యల పరిష్కారం కోసం గురువారం మెమోరాండం ఇవ్వడం జరిగింది. అనంతరం సిఐటియు జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో తాత ముత్తాతల నుండి వంశపారపర్యంగా సుంకరీ పని నీరడు పని చేసిన ఎస్సీ ఎస్టీ బీసీ కార్మికులను యధావిధిగా పనుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే గ్రామ సేవకుల నుండి ప్రభుత్వ ఉద్యోగులుగా జిపివోలుగా అటెండర్లుగా వెళ్లినవారు వంతుల వారి గ్రామ సేవకులకు సంఘంలో గానీ కులంలో గానీ కూర్చుని మాట్లాడుకున్నదాని ప్రకారం పెండింగ్ డబ్బులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.
తరతరాల నుండి తాత ముత్తాతల నుండి వంశ పారంపర్యంగా వస్తున్న వృత్తిని చదువుకున్న వాళ్ళు బతకనీలే అనే పెద్ద మనసుతో పనిని వదులుకొని ఊరికి ఒక్కరిని జిపివోలుగా వీఆర్వోలుగా ఎక్కిస్తే చాలామంది మాట్లాడుకున్న అగ్రిమెంట్



ప్రకారం డబ్బులు చెల్లించకుండా ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఇది చాలా అన్యాయమైన పని కాబట్టి వెంటనే మాట్లాడుకున్న దాని ప్రకారం ఏ గ్రామంలో పెండింగ్ ఉన్నదో వారు కచ్చితంగా తొందర్లోనే క్లియర్ చేసుకోవాలని కోరారు.
ఈ కార్యక్రమంలో రాజ్వీర్, రవి, శేఖర్ సాయిలు, అనిల్, గోపి, సాయిలు పోచయ్య రాజయ్య నర్సింలు మరియు గ్రామ సేవకులు పాల్గొన్నారు.

# కామారెడ్డి జిల్లా వైద్యుడికి రాష్ట్ర స్థాయి గౌరవం

### టీజీఎంసీ సిపిడి కమిటీలో డాక్టర్ అరవింద్ గౌడ్ కో-ఆప్టెడ్ సభ్యుడిగా నియామకం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి పట్టణానికి చెందిన ప్రముఖ శిశు వైద్య నిపుణుడు, జనని హాస్పిటల్‌లో సీనియర్ పీడియాట్రిషన్‌గా సేవలందిస్తున్న డాక్టర్ ఈ. అరవింద్ కుమార్ గౌడ్ కు రాష్ట్ర స్థాయి గౌరవం లభించింది. తెలంగాణ మెడికల్ కౌన్సిల్ ( టి జి ఎం సి )లోని కంటిన్యూయింగ్ ప్రొఫెషనల్ డెవలప్‌మెంట్ ( సిపిడి ) కమిటీకి ఆయనను కో-ఆప్టెడ్ సభ్యునిగా నియమించారు. నేషనల్ మెడికల్ కమిషన్ ( ఎన్ఎంసి ) మార్గదర్శకాల ప్రకారం రాష్ట్రంలోని వైద్యులు తమ వైద్య పరిజ్ఞానాన్ని నిరంతరం నవీకరించుకోవడం అవసరం.ఈ నేపథ్యంలో ప్రతి వైద్యుడు ప్రతి సంవత్సరం 5 క్రెడిట్ పాయింట్లు (సుమారు 40 గంటలు) కలిగిన సిపిడి కార్యక్రమాలలో పాల్గొనాల్సి ఉంటుంది. సిపిడి కమిటీ ద్వారా ప్రొఫెషనల్, బోధనా సంస్థలకు అక్రెడిటేషన్ ఇవ్వబడుతుంది. ఈ కార్యక్రమాల ద్వారా వైద్యులు తాజా వైద్య పరిజ్ఞానం, ఆవిష్కరణలను తెలుసుకునే అవకాశం కలుగుతుంది. అలాగే మెడికో -- లీగల్ అంశాలపై అవగాహన పెంపొందించడంపై కమిటీ ప్రత్యేక దృష్టి సారిస్తోంది. డాక్టర్ అరవింద్ కుమార్ గౌడ్ నియామకంపై కామారెడ్డి జిల్లా వైద్య వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.



## కామారెడ్డి పట్టణంలో ఎన్ ఎస్ యు ఐ 56వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహణ

కామారెడ్డి పట్టణంలో నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా (ఎన్ ఎస్ యు ఐ) 56వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ఆదేశాల మేరకు ఎన్ ఎస్ యు ఐ ను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం జరిగింది.ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు ఐరేణి సందీప్ ఆధ్వర్యంలో కామారెడ్డి నియోజకవర్గ కార్యాలయం వద్ద ఎన్ ఎస్ యు ఐ జెండాను ఎగరవేశారు. అనంతరం కామారెడ్డి డైరీ కళాశాల వద్ద విద్యార్థులతో కలిసి ఎన్ ఎస్ యు ఐ నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఐరేణి సందీప్ మాట్లాడుతూ, 1971లో మాజీ ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ నేతృత్వంలో ఎన్ ఎస్ యు ఐ స్థాపించబడిందని తెలిపారు.విద్యార్థుల హక్కులు, సంక్షేమం కోసం ఈ సంస్థ నిరంతరం పోరాటం చేస్తూ దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిందని పేర్కొన్నారు.
అలాగే ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ ఎన్ ఎస్ యు ఐ మరియు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి చేస్తున్న కృషి ని కొనియాడారు. వారి మార్గదర్శకత్వంలో విద్యార్థి ఉద్యమాలను మరింత బలోపేతం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ జిల్లా నాయకులు అందుగుల అనిల్, రోషన్, శ్యామ్ టింకు, విద్యార్థులు రంజిత్, విజయ్, సంజయ్, అనీష్, రోహిత్, సుజిత్, కుశాల్, అనిల్ కార్యకర్తలు పాల్గొన్నారు.




## రుద్రవరం అంగన్వాడి కేంద్రంలో ప్రజాపాలన ప్రగతిప్రణాళిక లో భాగంగా 99 రోజుల కార్యక్రమం

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

### చిన్నారులకు అన్నప్రాసన గ్రామ సందర్శన కార్యక్రమం

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలంలోని రుద్రవరం గ్రామంలో ప్రజాపాలన- ప్రగతిప్రణాళికల భాగంగా 99 రోజుల కార్యక్రమం లో భాగంగా రుద్రవరం అంగన్వాడి కేంద్రంలో ఐసిడిఎస్ సీడీపీఓ సౌందర్య ఆదేశాల మేరకు సూపర్వైజర్ శశి కిరణ్మయి అంగన్వాడి టీచర్ విజయ ఆశా వర్కర్లు ఎరుగోక్కుల సుజాత నారి పుష్పలత కలిసి గృహ సందర్శన కార్యక్రమం చేసినారు. ఇందులో భాగంగా అన్నప్రాసన, 6 నెలలు నిండి పిల్లల లకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో తల్లులు ఆశాలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.







## ప్రజా ప్రభుత్వంలో విద్య వైద్యానికి పెద్ద పీట

### జూన్ నుండి ఇందిరమ్మ ఆత్మీయ బరోసా అమలు

జూనియర్ కళాశాలలో విద్యార్థుల సంఖ్య పెంచేలా కృషి చేయాలి

రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

ప్రజా ప్రభుత్వంలో విద్య వైద్యానికి పెద్ద పీట వేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు.. గురువారం చందుర్తి మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 18 లక్షల 47 వేల నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన నిర్వహించారు.అనంతరం 99 మంది లబ్ధిదారులకు 32 లక్షల 45 వేల విలువ గల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు.







# జాతీయ స్థాయి లో వేములవాడ టీచర్ రాధిక కు గుర్తింపు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

### భారతీ ఎయిర్‌టెల్ ఫౌండేషన్ టిఎల్ఎం పోటీల్లో కె. రాధికకు 2వ స్థానం

### పరమాణు నిర్మాణం- నమూనాకు దక్కిన అరుదైన గౌరవం

### పాఠశాలలో ఘనంగా సత్కరించిన ప్రధానోపాధ్యాయులు సిబ్బంది

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణం లోని స్థానిక పీఎం శ్రీ. జెడ్పిఎచ్ ఎస్ బాలికల. ఉన్నత పాఠశాల లో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయురాలు కె. రాధిక కు జాతీయ స్థాయిలో సత్తా చాటారు. భారతీ ఎయిర్‌టెల్ ఫౌండేషన్ దేశవ్యాప్తంగా నిర్వహించిన ఉపాధ్యాయుల టిఎల్ఏం బోధనా సామగ్రి.తయారీ పోటీల్లో ఆమె రూపొందించిన. (పరమాణు నిర్మాణం) నమూనాకు ద్వితీయ బహుమతి లభించింది.క్లిష్టమైన సైన్స్ అంశాలను విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా వివరించడంలో ఆమె చూపిన సృజనాత్మకతకు ఈ గుర్తింపు లభించింది. ఈ సందర్భంగా గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. బన్నాజి నేతృత్వంలో రాధిక టీచర్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు. రాధిక కృషిని చూసి విద్యార్థులు స్ఫూర్తి పొందాలని ప్రధానోపాధ్యాయులు ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు జాతీయ స్థాయిలో ఇటువంటి గుర్తింపు పొందడం అభినందనీయమన్నారు.ఈ ఘనవిజయం సాధించిన సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుల మాట్లాడుతూ రాధిక సాధించిన ఈ విజయం మన పాఠశాలకే కాకుండా జిల్లాకే గర్వకారణం. ఉపాధ్యాయులు తమ సృజనాత్మకతతో బోధనను సులభతరం చేస్తే విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తి పెరుగుతుంది. ఈ విజయం విద్యార్థులకు మరియు తోటి ఉపాధ్యాయులకు గొప్ప స్ఫూర్తినిస్తుంది" అని ప్రధానోపాధ్యాయులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి.కృష్ణ వి.బాలరాజు సత్యనారాయణ, ఏ. సరళ, టి. సరిత టి బాబు రాజు రవీందర్ రావు, ఎన్ స్వాతి, సిహెచ్ అరుంధతి. కె.సుచరిత. పి.వనిత సవిత.జి.వనిత.సునీత మరియు సిబ్బంది తదితరులు పాల్గొని రాధిక కు అభినందనలు తెలియజేశారు.




## ఎండాకాలం దృష్టిలో పెట్టుకుని నిరుపేదలకు పాదరక్షల పంపిణీ

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

### కొరగానే గత 3 సంవత్సరాలుగా 50 జతల పాదరక్షలు అందిస్తున్న గుప్తాదాత

మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు ప్రారంభినప్పటి నుండి నిరుపేదల అవసరాలకు అనుగుణంగా దాతల సహకారంతో ఎండాకాలం పాదరక్షలు, వర్షాకాలం గొడుగులు, చలికాలం రగ్గులు అంతే కాకుండా వృద్దులకు చేతికర్రలు, పేద మహిళలకు చీరల పంపిణీ చేయడం జరుగుతుందని, అంతే కాకుండా నేడు కొరగానే గుప్తాదాత అందించిన పాదరక్షలు పేదలకు అందజేయడం జరిగిందని పాదరక్షలు అందించిన గుప్తదాతకు ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్, గొంగళ్ల రవికుమార్ కౌన్సిలర్ తోట రాజు సగ్గు రాహుల్ పసుల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.








## ప్రతి పాఠశాలలో ఒక్కరైనా బోధనేతర సిబ్బందిని నియమించాలి

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

### మొగిలి లక్ష్మణ్ జిల్లా ప్రధాన కార్యదర్శి

రాష్ట్రోపాధ్యాయ సంఘం ఎస్టీయూ రాజన్న సిరిసిల్ల జిల్లా ద్వితీయ కార్యవర్గ సమావేశం రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని రాష్ట్రోపాధ్యాయ సంఘం ఎస్టీయూ రాజన్న సిరిసిల్ల జిల్లా ద్వితీయ కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు రేవోజు సదానందం అధ్యక్షతన వేములవాడ పట్టణం లోని గవర్నమెంట్ హైస్కూల్ నందు జరిగింది.ఈ సమావేశంలో సంఘ కార్యవర్గం రాష్ట్ర ప్రభుత్వం పిఆర్సీ నివేదిక ను తెప్పించకుని వెంటనే పిఆర్సీని ప్రకటించాలని పెండింగ్ లో ఉన్న డిఏ లను వెంటనే విడుదల చేయాలని, పెన్షనర్ల రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించాలని, ప్రాథమిక పాఠశాలలన్నింటిలో ప్రిప్రైమరీ తరగతులు ప్రారంభించాలని, పదవ తరగతి లో ఫిజిక్స్, బయోలజీ లలో 100 మార్కులకు ప్రత్యేకంగా పరీక్షలు నిర్వహించాలని పాఠశాలలకు ఉచిత విద్యుత్ అందించాలని మరియు ప్రతి పాఠశాలలో ఒక్కరైనా బోధనేతర సిబ్బందిని నియమించాలి. వివిధ తీర్మానాలను ఆమోదించడం జరిగింది ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి మొగిలి లక్ష్మణ్ వార్షిక నివేదిక సమర్పించడం జరిగింది అన్ని మండలాల అధ్యక్ష కార్యదర్శులు హాజరై వార్షిక నివేదికలు సమర్పించడం జరిగినది ఈ కార్యక్రమంలో యాదగిరి రామంచ రవీందర్ ఎస్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తిని సత్యనారాయణ గౌడ్,ఎస్టీయూ జిల్లా ఆర్థిక కార్యదర్శి నవీన్, మరియు జిల్లా బాధ్యులు, మండల బాధ్యులు పాల్గొన్నారు.









## రైతన్నల చెంతకు విద్యుత్ సేవలు.. 'పొలం బాట'లో వేములవాడ మున్సిపల్ చైర్మన్ పర్యటన

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

### వేలాడుతున్న వైర్లు, ఒరిగిన స్తంభాలకు తక్షణ మోక్షం.. అధికారుల సమక్షంలో రైతుల సమస్యల పరిశీలన

### కొత్త విద్యుత్ కనెక్షన్లకు సువర్ణ అవకాశం: మీ-సేవలో రూ. 4000 చెల్లిస్తే చాలు: పుల్కం రాజు

రైతాంగానికి సాగు నీరు అందించడంలో కీలకమైన విద్యుత్ సరఫరాలో ఎదురవుతున్న అంతరాయాలను తొలగించి, క్షేత్రస్థాయిలో సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఉత్తర మండల విద్యుత్ పంపిణీ సంస్థ (ఎన్పీడీసీఎల్) 'పొలం బాట' కార్యక్రమాన్ని ముమ్మరంగా నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు 15వ వార్డు పరిధిలోని లాలపల్లి వ్యవసాయ క్షేత్రాల్లో పర్యటించారు. విద్యుత్ శాఖ ఏఈ సిద్ధార్థతో కలిసి ఆయన స్వయంగా పొలాల వెంట తిరుగుతూ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ముఖ్యంగా సాగు భూముల్లో ప్రమాదకరంగా వేలాడుతున్న విద్యుత్ తీగలను సరిచేయడం, ఒరిగిన స్తంభాలను నిటారుగా నాటడం, ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించడం వంటి పనులను సిబ్బంది తక్షణమే చేపడుతున్నట్లు చైర్మన్ ఈ సందర్భంగా వివరించారు. అధికారులు, సిబ్బంది నిత్యం క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ లైన్ క్లియరెన్స్ పనులు చేపట్టడం వల్ల రైతులకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ అందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు అదేవిధంగా ఇంటికి సంబంధించిన నూతన విద్యుత్ కనెక్షన్లు కావాల్సిన వారికీ ప్రభుత్వం కల్పిస్తున్న వెసులుబాటును చైర్మన్ గుర్తుచేశారు. కిలోమీటర్ పరిధిలో కొత్త కనెక్షన్లు పొందేందుకు మీ-సేవా కేంద్రాల్లో కేవలం 4,000 రూపాయలు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. అధికారులే నేరుగా తమ వద్దకు వచ్చి సమస్యలను పరిష్కరించడం పట్ల స్థానిక రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి పర్యవేక్షణలో జరుగుతున్న ఈ 'పొలం బాట' కార్యక్రమం క్షేత్రస్థాయిలో విద్యుత్ వ్యవస్థను బలోపేతం చేస్తోందని సంబంధిత అధికారులు వెల్లడించారు.






# మసీద్ బండలో శేరిలింగంపల్లి అసెంబ్లీ ముఖ్య నాయకుల సమావేశం

## రాష్ట్ర అధికార ప్రతినిధి శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జ్ రవికుమార్ యాదవ్..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**

గురువారం రోజు మసీద్ బండలో బీజేపీ కార్యాలయంలో బూత్ కమిటీలు పూర్తి, పార్టీ బలోపేతం చేసేందుకు చేపట్టవలసిన కార్యక్రమాలపై నిర్వహించిన భారతీయ జనతా పార్టీ ముఖ్య నాయకుల సమావేశం లో జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అజిత్ ,రవీందర్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మహిపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు నరేష్, ఇతర నాయకులతో కలిసి పాల్గొన్న బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి , శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వానికి రెండున్నరేళ్లు సమయం ఇచ్చాం, ఏమైనా చేస్తారేమోనని, ఇప్పటికీ ఇంకా అవే మాయమాటలతో ప్రజలను మభ్యపెడుతూనే ఉన్నారు, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందని, దీని కోసం మన నియోజకవర్గంలోని ప్రతి బూత్ లో బూత్ కమిటీలు పూర్తి చేయాలని పిలుపునిచ్చారు, అలాగే బూత్ అధ్యక్షులు, బూత్ కమిటీల సభ్యులు, కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు, మనం ప్రజలకు చేరువగా ఉంటే ప్రజల మద్దతు మనకు ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు, కేంద్ర ప్రభుత్వ పథకాలను, బీజేపీ సిద్ధాంతాలను వివరించి వీలైనంత ఎక్కువ మందిని పార్టీ లోకి ఆహ్వానించాలని కోరారు, నాయకులు ,కార్యకర్తలందరూ పార్టీ బలపేతానికి కృషి చేయాలన్నారు, అలాగే అంబేద్కర్ జయంతి వేడుకలు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి బూత్ లో నిర్వహించాలన్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మహిపాల్ రెడ్డి,అశోక్ కురుమ,రవీందర్ రావు, బుచ్చిరెడ్డి,వసంత్ యాదవ్, కేశవరావు , రామరాజు రాధాకృష్ణ యాదవ్ ,అనిల్ గౌడ్, మాణిక్ రావు, కృష్ణంరాజు,రాజేష్ గౌడ్, పద్మ, సింధు రెడ్డి,బిందు ,విజయలక్ష్మి,దుర్గాప్రసాద్, మొదలగువారు పాల్గొన్నారు.





# ప్రభుత్వ ఆసుపత్రిలో 100 పడకల క్రిటికల్ కేర్ భవన ప్రారంభోత్సవం

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**

కొండాపూర్ జిల్లా ఆసుపత్రిలో రూ. 40 కోట్ల 50 లక్షల రూపాయల అంచనావ్యయంతో నూతనంగా నిర్మించబోయే 100 పడకల క్రిటికల్ కేర్ విభాగం భవనం నిర్మాణం పనులకు తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య ,వైద్య కుటుంబసంక్షేమ ,సైన్స్, టెక్నాలజీ శాఖామాత్యులు దామోదర రాజనర్సింహ , ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్ క్రిస్టినా , డి ఎం లలిత దేవి , రాజేంద్రనగర్ ఆర్డీవో వెంకట్ రెడ్డి , తహసీల్దా ర్ మహిపాల్ రెడ్డి , తాజామాజీ కార్పొరేటర్లు హమీద్ పటేల్, నార్నె శ్రీనివాసరావు ల తో కలిసి శంకుస్థాపన చేసిన పి ఎ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ క్రిటికల్ కేర్ బ్లాక్ శంకుస్థాపన తర్వాత కొండాపూర్ హాస్పిటల్, డయాగ్నస్టిక్స్ హబ్‌ను ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ,పిఎసి చైర్మన్ గాంధీ సందర్శించారు.వైద్య సేవలు, ల్యాబ్ టెస్టులు, తదితర అంశాలపై పేషెంట్లను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ కొండాపూర్ జిల్లా ఆసుపత్రిలో రూ.40 కోట్ల 50 లక్షల రూపాయల అంచనావ్యయంతో నూతనంగా నిర్మించబోయే 100 పడకల క్రిటికల్ కేర్ విభాగం నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని మన నియోజకవర్గ ప్రజలకు, పరిసర ప్రాంత ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుంది అని , పేద ,మధ్యతరగతి ప్రజలకు అత్యవసర వైద్య చికిత్స కు అవసరయ్యే నాణ్యమైన వైద్యం అందించే దిశగా ముందడుగు



వేస్తున్నామని, ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని, అన్ని హంగులతో సకల సౌకర్యాల తో నిర్మించి ప్రజలకు త్వరలోనే అందుబాటులోకి తీసుకువస్తామని, నాణ్యత ప్రమాణాలతో నిర్మించాలని ,నాణ్యత విషయం లో ఎక్కడా రాజీపడకూడదని పనులు త్వరితగతిన పూర్తి చేసి త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు, వైద్య సిబ్బంది, మాజీ కౌన్సిలర్లు, కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా కొనసాగుతున్న శ్రీ భద్రేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

**తాండూరు, ఏప్రిల్ 9 నీలగిరి వార్త :**

శ్రీ భద్రేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు కన్నుల పండుగగా కొనసాగుతున్నాయి. గురువారం రాత్రి జాతర ఉత్సవ కమిటీ అధ్యక్షులు మేడి మహేష్ కుమార్ , దేవాలయ ఈవో శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో శ్రీ భావిగి భద్రేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు, పల్లకి సేవలు కొనసాగుతున్నాయి. భక్తుల సందడి రోజు రోజుకి పెరుగుతోంది. భద్రేశ్వర స్వామి ఉత్సవ విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి పల్లకి సేవను వైభవంగా నిర్వహించారు. రాత్రి 11 గంటల తర్వాత ప్రారంభమైన ఈ పల్లకి సేవ అర్ధరాత్రి రెండు గంటలు దాటే వరకు భక్తిరసంతో కొనసాగింది.పల్లకి సేవకు ముందు భజనలు, ఆటపాటలతో వాతావరణం భక్తిమయంగా మారింది. ముఖ్యంగా ఒగ్గు కళాకారుల విన్యాసాలు, పురంతాయాల ఆటపాటలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ వేడుకల్లో వీరశైవ సమాజం సభ్యులు, పట్టణ ప్రముఖులు , భారీ సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారికి ఘన స్వాగతం పలికారు. నగరేశ్వర భజన మండలి, వీరశైవ సమాజం, ఆర్యవైశ్య సమాజం సభ్యులు అడుగడుగునా అల్పాహారాలు ఏర్పాటు చేసి భక్తులకు అందించారు. మరికొందరు భక్తులు టీ, మంచినీళు అందిస్తూ సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.





# అత్తాపూర్ గ్రామాన్ని అభివృద్ధి పరిచే విధంగా పనిచేస్తాం

## గ్రామ సర్పంచ్ సంతోష్ రెడ్డి

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం**

నవాబుపేట్ మండల పరిధిలోని అత్తాపూర్ గ్రామాన్ని అభివృద్ధిపరిచే విధంగా చర్యలు చేపడతామని గ్రామ సర్పంచ్ సంతోష్ రెడ్డి పేర్కొన్నారు ఆయన మాట్లాడుతూ. నూతనంగా గ్రామపంచాయతీ సర్పంచ్ గా గెలిచినప్పటినుండి గ్రామంలో ఉన్న ప్రతి సమస్యలను తీర్చే విధంగా చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు అదేవిధంగా గ్రామ అభివృద్ధి కోసం 35 లక్షల నిధులు తీసుకురావడం జరిగిందని ఆ నిధులతో సిసి రోడ్లు కల్వర్టు పనులు అదేవిధంగా డ్వాక్రా మహిళ భవనం ఫుడ్ షెడ్డు ఏర్పాటు చేయడం జరిగిందని భవన నిర్మాణం పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు అదేవిధంగా గ్రామంలో ప్రతి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి తీర్చే విధంగా కష్టపడి పని చేస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వ ఇచ్చే పథకాలను గ్రామంలోని ప్రజలకు అందించే విధంగా కృషి చేస్తానని అన్నారు. త్వరలోనే గ్రామపంచాయతీ నూతనంగా నిర్మించి ప్రారంభించడం జరుగుతుందని అన్నారు.గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా గ్రామాన్ని అభివృద్ధి చేస్తానన్నారు గ్రామంలోని ప్రతి వార్డులో ఉన్న సమస్యలను తీర్చి గ్రామాభివృద్ధికి తోడ్పడుతామన్నారు త్వరలోనే 100 డ్రైనేజీ ని కూడా తీసుకువచ్చి పనిచేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికే గ్రామంలో ఎంతో ఇబ్బందికరంగా ఉన్న రోడ్లను నూతనంగా సిసి రోడ్లు నిర్మించడం జరిగిందని గ్రామంలో మరికొన్ని నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తానన్నారు తోటి సీనియర్ నాయకులతో పాటు గ్రామ నాయకులతో సలహాలు తీసుకొని గ్రామాన్ని మరింత అభివృద్ధిపరిచే విధంగా చర్యలు చేపడతానన్నారు










# దివ్యాంగుల నూతన పెన్షన్లపై ఎమ్మెల్యేను కలిసిన నాయకులు

## అర్హులైన ప్రతి దివ్యాంగులకు, వృద్ధులకు పెన్షన్ అందించేలా చూడాలి

## పెండింగ్‌లో ఉన్న పింఛన్లు విడుదల చేయాలి

**నీలగిరి వార్త ప్రతినిధి షాద్ నగర్**

షాద్‌నగర్ నియోజకవర్గంలో అర్హులైన దివ్యాంగులు, వృద్ధులకు పెన్షన్లు వెంటనే మంజూరు చేయాలని, వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆశన్న గారి భుజంగారెడ్డి, ముష్టిపల్లి వార్డ్ సభ్యుడు విశ్వక్ రాజు నాయక్ కలిసి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను ఆయన కార్యాలయంలో విన్నవించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...నియోజకవర్గంలో అనేక మంది అర్హులైన దివ్యాంగులు, వృద్ధులు నెలలుగా నూతన పెన్షన్ల కోసం ఎదురుచూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.పెండింగ్‌లో ఉన్న పెన్షన్లను తక్షణమే మంజూరు చేసి, బాధితులకు న్యాయం చేయాలని కోరారు.ప్రజా ప్రభుత్వ హామీల ప్రకారం శాసనసభ సమావేశాల్లో ప్రకటించినట్టుగా అర్హులైన ప్రతి దివ్యాంగుడు, వృద్ధుడికి పెన్షన్ అందేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు.నియోజకవర్గ వ్యాప్తంగా అర్హులందరికీ పింఛన్లు అందేలా తగిన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక సంఘం నేతలు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# చేవెళ్ల పార్లమెంట్‌కు కొత్త శక్తి - బీఎస్పీ ఇన్‌చార్జ్‌గా సయ్యద్ అమీర్ నియామకం

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**



బహుజన్ సమాజ్ పార్టీ బలోపేతానికి మరింత ఊపు తెచ్చే విధంగా కీలక నిర్ణయం తీసుకుంది. పార్టీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి ఆశయాలను ముందుకు తీసుకెళ్లే క్రమంలో, తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జీలు గౌ. అతర్ సింగ్ రావు (మాజీ ఎమ్మెల్సీ), గౌ. సురేష్ ఆర్య మార్గదర్శకత్వంలో, రాష్ట్ర కోఆర్డినేటర్ బి. చంద్రశేఖర్ ముదిరాజ్ సమాచారంతో కీలక నియామకం జరిగింది.జోన్-4 (రంగారెడ్డి) పరిధిలోని చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గానికి సయ్యద్ అమీర్ ని నూతన పార్లమెంట్ ఇన్‌చార్జ్‌గా నియమిస్తూ, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రామ్ శేఖర్ విలేకరుల సమావేశంలో అధికారికంగా ప్రకటించారు.గ్రామంలో ఆనందోత్సాహంసయ్యద్ అమీర్ నియామకంపై ఆయన స్వగ్రామమైన కోట్ మర్పల్లి గ్రామంలో ఆనంద వాతావరణం నెలకొంది. గ్రామ ప్రజలు, స్నేహితులు, అభిమానులు ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. సాధారణ వ్యక్తిగా ప్రజల మధ్య జీవించిన వ్యక్తికి ఇంత పెద్ద బాధ్యత రావడం గర్వకారణమని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు.పార్టీ శ్రేణుల నుంచి శుభాకాంక్షల వెల్లువబీఎస్పీ నాయకులు, కార్యకర్తలు సయ్యద్ అమీర్ నియామకాన్ని హర్షిస్తూ, ఆయన నాయకత్వంలో పార్టీ మరింత బలపడుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలపై చురుకుగా స్పందించే నాయకుడిగా అమీర్ గారు నిలుస్తారని తెలిపారు.

"పార్టీని ఉన్నత స్థాయికి తీసుకెళ్తా" -- అమీర్ఈ సందర్భంగా సయ్యద్ అమీర్ గారు మాట్లాడుతూ, పార్టీ నాపై ఉంచిన విశ్వాసానికి కృతజ్ఞతలు తెలిపారు. చేవెళ్ల పార్లమెంట్ పరిధిలో బహుజన ఉద్యమాన్ని మరింత బలోపేతం చేసి, పార్టీని ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని దృఢంగా చెప్పారు. ప్రతి కార్యకర్తను కలుపుకొని ముందుకు సాగుతూ, ప్రజల ఆశయాలకు అనుగుణంగా సేవలు అందిస్తానని హామీ ఇచ్చారు.

మొత్తంగా, సయ్యద్ అమీర్ నియామకం బహుజన్ సమాజ్ పార్టీకి కొత్త ఉత్సాహాన్ని తీసుకొచ్చిందని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. గ్రామ స్థాయి నుండి పార్లమెంట్ స్థాయి వరకు పార్టీని మరింత బలపరచే దిశగా ఈ నియామకం కీలక మలుపుగా మారనుంది.

# గోదావరి జలాలతో రైతుల ఆశలు నెరవేర్చిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

నీళ్లు వచ్చిన రోజు పండగ ఆ రోజు తీసుకొచ్చిన నేత ఆది శ్రీనివాస్

రూరల్ కాంగ్రెస్ నాయకులు

ఎదురుగట్ల మాజీ సర్పంచ్ సోయినేనీ కరుణాకర్

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలంలోని ఎదురుగట్ల గ్రామ చెరువులో గోదావరి జలాలు చేరడంతో గ్రామం పండుగ వాతావరణంలో మునిగిపోయింది. చెరువు నిండుగా నీటితో కళకళలాడుతుండగా, గంగమ్మ తల్లికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు ఘనంగా పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ---ఎదురుగట్ల చెరువుకు గోదావరి జలాలు చేరడం వెనుక ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నిరంతర శ్రమ, దూరదృష్టి ఉందని కొనియాడారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, రైతుల సంక్షేమం పట్ల ఆయన చూపుతున్న చిత్తశుద్ధి వల్లే ఈ రోజు చెరువు నిండుగా నీటితో కళకళలాడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో. మండల అధ్యక్షుడు వకుళాభరణం శ్రీనివాస్. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు.సోయినేనీ కరుణాకర్. గ్రామ సర్పంచ్ కదారి తిరుపతి సంధ్య.అడిక శ్రీనివాసరెడ్డి జైపాల్ రెడ్డి పొన్నం మల్లేశం నేదూరీ నరసయ్య పాలకుర్తి శంకరయ్య రోమాల ప్రవీణ్ వంగపల్లి మల్లేశం గంగారెడ్డి భూమిరెడ్డి సత్యనారాయణ రెడ్డి ప్రకాష్ రామస్వామి బాలయ్య కిషన్ నాగేందర్ నాగరాజు కొమురయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ గ్రామాల సర్పంచ్లు.రైతులు పాల్గొన్నారు







# ప్రజా ప్రభుత్వంలో విద్య వైద్యానికి పెద్ద పీట

జూన్ నుండి ఇందిరమ్మ ఆత్మీయ బరోసా అమలు

జూనియర్ కళాశాలలో విద్యార్థుల సంఖ్య పెంచేలా కృషి చేయాలి

రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

ప్రజా ప్రభుత్వంలో విద్య వైద్యానికి పెద్ద పీట వేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు.. గురువారం చందుర్తి మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 18 లక్షల 47 వేల నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన నిర్వహించారు.అనంతరం 99 మంది లబ్ధిదారులకు 32 లక్షల 45 వేల విలువ గల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు.







# రైతన్నల చెంతకు విద్యుత్ సేవలు.. 'పొలం బాట'లో వేములవాడ మున్సిపల్ చైర్మన్

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేలాడుతున్న వైర్లు, ఒరిగిన స్తంభాలకు తక్షణ మోక్షం.. అధికారుల సమక్షంలో రైతుల సమస్యల పరిశీలన

కొత్త విద్యుత్ కనెక్షన్లకు సువర్ణ అవకాశం: మీ-సేవలో రూ. 4000 చెల్లిస్తే చాలు: పుల్కం రాజురైతాంగానికి సాగు నీరు అందించడంలో కీలకమైన విద్యుత్ సరఫరాలో ఎదురవుతున్న అంతరాయాలను తొలగించి, క్షేత్రస్థాయిలో సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఉత్తర మండల విద్యుత్ పంపిణీ సంస్థ (ఎన్పీడీసీఎల్) 'పొలం బాట' కార్యక్రమాన్ని ముమ్మరంగా నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు 15వ వార్డు పరిధిలోని లాలపల్లి వ్యవసాయ క్షేత్రాల్లో పర్యటించారు. విద్యుత్ శాఖ ఏఈ సిద్ధార్థతో కలిసి ఆయన స్వయంగా పొలాల వెంట తిరుగుతూ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ముఖ్యంగా సాగు భూముల్లో ప్రమాదకరంగా వేలాడుతున్న విద్యుత్ తీగలను సరిచేయడం, ఒరిగిన స్తంభాలను నిటారుగా నాటడం, ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించడం వంటి పనులను సిబ్బంది తక్షణమే చేపడుతున్నట్లు చైర్మన్ ఈ సందర్భంగా వివరించారు. అధికారులు, సిబ్బంది నిత్యం క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ లైన్ క్లియరెన్స్ పనులు చేపట్టడం వల్ల రైతులకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ అందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు అదేవిధంగా ఇంటికి సంబంధించిన నూతన విద్యుత్ కనెక్షన్లు కావాల్సిన వారికీ ప్రభుత్వం కల్పిస్తున్న వెసులుబాటును చైర్మన్ గుర్తుచేశారు. కిలోమీటర్ పరిధిలో కొత్త కనెక్షన్లు పొందేందుకు మీ-సేవా కేంద్రాల్లో కేవలం 4,000 రూపాయలు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. అధికారులే నేరుగా తమ వద్దకు వచ్చి సమస్యలను పరిష్కరించడం పట్ల స్థానిక రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి పర్యవేక్షణలో జరుగుతున్న ఈ 'పొలం బాట' కార్యక్రమం క్షేత్రస్థాయిలో విద్యుత్ వ్యవస్థను బలోపేతం చేస్తోందని సంబంధిత అధికారులు వెల్లడించారు.






# సబ్ స్టేషన్ నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

రాజన్న సిరిసిల్ల జిల్లా లో సబ్ స్టేషన్ నిర్మాణానికి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ స్థల పరిశీలన చేశారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం సమీపంలో నూతన సబ్ స్టేషన్ నిర్మాణానికి స్థలాలను గురువారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఎన్పీడీసీఎల్ సీఈ అశోక్ తో కలిసి పరిశీలించారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి, కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ పరిశీలనలో సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, సిరిసిల్ల డిప్యూటీ తహసీల్దార్ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మూడో రోజుకి చేరిన భారత కమ్యూనిస్టు పార్టీ విరాళాల సేకరణ

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా కార్యాలయంలో మరియు కామారెడ్డి రామారెడ్డి రోడ్డు ప్రాంతంలో విరాళాల సేకరణ నిర్వహించడం జరిగింది. భారత కమ్యూనిస్టు పార్టీ చెరువు వ్యాపారుల కోసం పేద ప్రజల కోసం నిరుద్యోగులకు ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాల కోసం రాష్ట్ర యుక్తంగా విరాళాలు సేకరణ నిర్వహిస్తున్నామని ఆమె అన్నారు. కార్పొరేట్. అంబానీ ఆదానీలకు వ్యతిరేకంగా వ్యవసాయ రంగాన్ని మరియు పోరాడాలని అదేవిధంగా కేంద్ర ప్రభుత్వము రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను మూడు సంవత్సరాలు దగ్గరకు వస్తున్న అమలజేయకపోవడం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యమని ప్రపంచంలో అమెరికా సామ్రాజ్యవాదం కొనసాగుతున్న అమెరికా ఆధిపత్యం వల్ల చిన్న చిన్న దేశాలకు ఎగుమతి దిగుమతి గ్యాస్ పెట్రోల్ నిత్యవసర ధరలు పెరిగిపోతున్నాయని ఆమె అన్నారు. ఇప్పటికైనా అమెరికా ఆధిపత్యాన్ని ఆపాలని యుద్ధాన్ని విరమించుకోవాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు పశ్య పద్మ మరియు సిపిఐ జిల్లా కార్యదర్శి. ఎల్ దశరథ్. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి బాలరాజ్ సాయిలు ప్రవీణ్ సంపత్ శివప్రసాద్ అశోక్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.





# రిటైర్డ్ పోలీస్ ఉద్యోగులకు 100 చైర్స్ అందించిన పీసీసీ ప్రధాన కార్యదర్శి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి నియోజకవర్గం పరిధిలో ఉన్న రిటైర్డ్ పోలీస్ సంఘ సభ్యులకు 100 చైర్స్ ను తెలంగాణ పీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి అందించారు. తమ సంఘ భవనం కోసం స్థలం కావాలని కోరగా అందుకు తెలంగాణ పీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి సానుకూలంగా స్పందించారు.100 చైర్స్ అందించినందుకు రిటైర్డ్ పోలీసుల సంఘము ఆధ్వర్యంలో అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలోపోలీస్ రిటైర్డ్ ఎస్సై ఉద్యోగుల అధ్యక్షులు, లక్ష్మణ్, ఉపాధ్యక్షులు మజార్, హల్దర్, సాయన్న, మజార్, ఆనంద్ రావు, గాంధీ గౌడ్, మధుసూదన్ గౌడ్, కోనారెడ్డి, రాంగోపాల్ గౌడ్, రమేష్. రాంగోపాల్ గౌడ్, లక్ష్మణ్, రాఘవులు, వీరయ్య, రామచంద్రం, ఇదాయత్ అలీ ఉన్నారు.



# రోడ్డు భద్రతపై వారం రోజుల పాటు ప్రత్యేక కార్యాచరణ: వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర చీఫ్ సెక్రటరీ ఆదేశం

రోడ్డు భద్రతపై వారం రోజుల పాటు ప్రత్యేక కార్యాచరణ: వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర చీఫ్ సెక్రటరీ



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

ఏప్రిల్ 13 నుండి 18 వరకు జిల్లాలో "అరైవ్ అలైవ్" కార్యక్రమం: జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్రోడ్డు భద్రతపై వారం రోజుల పాటు ప్రత్యేక కార్యాచరణ...అన్ని శాఖల సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి...వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర చీఫ్ సెక్రటరీ ఆదేశం...ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన"అరైవ్ అలైవ్" (ూతీతీఱఙవ ూశ్రీఱఙవ) కార్యక్రమాన్ని జిల్లాలో ఏప్రిల్ 13 నుండి 18 వరకు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు.రాష్ట్ర చీఫ్ సెక్రటరీ అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారం రోజుల పాటు చేపట్టాల్సిన కార్యక్రమాలను ఖరారు చేశారు.వారపు కార్యాచరణ వివరాలు:ఏప్రిల్ 13 (1వ రోజు): గ్రామ స్థాయిలో సర్పంచ్ నేతృత్వంలో 9 మందితో 'రోడ్డు భద్రతా కమిటీ'ల ఏర్పాటు. రోడ్ల పక్కన పొదలు తొలగించడం, తెరిచి ఉన్న బావులను మూసివేయడం వంటి పనులు చేపట్టాలి.3ఏప్రిల్ 14 (2వ రోజు): అంబేద్కర్ జయంతి సందర్భంగా రహదారి భద్రతపై ప్రతిజ్ఞ. ప్రమాదకర కూడళ్లలో జిబ్రా క్రాసింగ్, సైన్ బోర్డులు, రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు.ఏప్రిల్ 15 (3వ రోజు): పిల్లల రహదారి భద్రతా దినోత్సవం. విద్యార్థులతో మానవ గొలుసు, పాఠశాల వాహనాల తనిఖీ మరియు తల్లిదండ్రులకు అవగాహన లేఖలు.ఏప్రిల్ 16 (4వ రోజు): సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం. హెల్మెట్, సీట్‌బెల్ట్ ధారణపై డ్రైవర్లకు ప్రత్యేక తనిఖీలు మరియు అవగాహన.ఏప్రిల్ 17 (5వ రోజు): 'గోల్డెన్ అవర్'పై శిక్షణ. ప్రమాద బాధితులను కాపాడే ప్రథమ చికిత్సపై అంబులెన్స్ డ్రైవర్లు, పోలీసులకు శిక్షణ.ఏప్రిల్ 18 (6వ రోజు): సున్నా అమలు దినం. నిబంధనలు ఉల్లంఘించిన వారికి జరిమానాకు బదులుగా కౌన్సెలింగ్ ఇచ్చి మార్పు తీసుకురావడం.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఎస్పీ రాజేష్ చంద్ర మాట్లాడుతూ, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించడం ద్వారా విలువైన ప్రాణాలను కాపాడవచ్చని పేర్కొన్నారు.